# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 10 - ఆగస్టు - 2026 : పేజీలు 12


## మహిమాన్వితులు బెహలూల్ షా ఖాద్రీ బాబా

▪ రేపటి నుంచి గంధం ఉత్సవాలు ▪ 13న గంధం పూజ మహోత్సవం ▪ పీఠాధిపతి ఆదోని షరీఫ్ షా వలీ వెల్లడి





మిగతా 2లో

# గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



- సంకల్పంతో గిరిజనులు ఎదగాలి
- ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రతి ఒక్కరూ తమ పిల్లలను విద్యావంతులుగా చేయాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- గిరిజన సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప

**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 09 మనంన్యూస్ :**

గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, గిరిజనులు మంచి సంకల్పంతో అలాగే ఎదగాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబం లోనితమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని గిరిజన భవన్ లో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, రాష్ట్ర ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు సభావత్ సోమ్లా నాయక్ పాల్గొన్నారు. అలాగే వివిధ గిరిజన సంక్షేమ, అభివృద్ధి సంఘాల ప్రతినిధులు,గిరిజన గురుకుల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, పలువురు గిరిజన మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొలుత ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 1994 "సం" డిసెంబర్ 23న ఆదివాసుల హక్కుల పరిరక్షణ కొరకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంను ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన నిర్వహించాలని ఐక్యరాజ్యసమితిలోని మానవ హక్కుల మరియు రక్షణ సబ్ కమిషన్ తీర్మానించి ఆమోద ముద్ర వేసిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలలోని ఆదివాసుల మానవ హక్కుల పరిరక్షణపర్యావరణం అభివృద్ధి విద్యా మరియు వైద్య రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సహకారం అందించడమే అంతర్జాతీయఆదివాసి దినోత్సవ ముఖ్య ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు అనేకసంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న నేపథ్యంలో అర్హులందరూ వాటిని ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని వేచిచూడకుండా ఒక సంకల్పంతో గిరిజనులు ఎదగాలని అన్నారు. తమ పిల్లలను మంచి విద్య బోధనలు నేర్పించి వారు ఉన్నత స్థాయికి వెళ్లడానికి దోహదపడాలన్నారు. ప్రభుత్వంఅందిస్తున్న ఉచిత విద్య, ఆహారం, దుస్తులు తదితర సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన గిరిజన సమాజం అర్జీలసమస్య లను పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలు కృషి చేస్తున్నాయని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి

మిగతా 2లో

## సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అండ

- ప్రజల గడపకు సంక్షేమ పథకాలు
- పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- చేనేత కార్మికులకు రూ.25 వేల ఆర్థిక సాయం
- అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు పాలనే దిక్సూచి
- "ఇంటింటికి తెలుగుదేశం "కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం ఆగష్టు 9 మనంన్యూస్ :** పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్య మంత్రిచంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని 31వ వార్డులో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయదుర్గం పట్టణంలో అధిక సంఖ్యలో

మిగతా 2లో



## డీఎస్సీ అక్రమాల నుంచి ఇసుక దోపిడీ వరకు.. సవితపై ఉషశ్రీ చరణ్ ఫైర్!

- లోకేష్ రాజీనామా చేయాలి.. డీఎస్సీపై సీబీఐ విచారణ జరపాలి"
- మద్యం అధిక ధరల నుంచి ఇసుక అక్రమ రవాణా వరకు.. ప్రజలకు సమాధానం చెప్పాలి
- వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అక్రమాలకు పాల్పడిన వారు మూల్యం చెల్లించుకోవాల్సిందే



**గోరంట్ల, ఆగస్టు 9 మనంన్యూస్ :** డీఎస్సీ-2025 నియామకాల్లో అక్రమాలు, అవకతవకలపై సమగ్ర సీబీఐ విచారణ జరపాలని, ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోరంట్లలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ రాజకీయంగా వేడెక్కింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో విద్యార్థులు, డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగాఉషశ్రీచరణ్ అధికార పక్షంపై, ముఖ్యంగా మంత్రి సవిత, ఆమె అను చరులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నియో జకవర్గంలోప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం, అధికార పార్టీ నాయకులు సమాధానంచెప్పాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామకాల



మిగతా 12లో

## గొంతెండుతోంది...నీటి కష్టాలు పట్టవా..?

# ప్రజల గోడు వినిపించదా..?

- ప్రజల సమస్యలను గాలికొదిలేసిన మున్సిపల్ యంత్రాంగం..ఇలాంటి కమిషనర్ అవసరమా?
- ట్యాంకర్లతో కాలం వెళ్లదీస్తున్న అధికారులు..శాశ్వత పరిష్కారం ఎక్కడ?
- ముందస్తు చర్యలు ఎందుకు చేపట్టలేదు?.. ప్రజలపై 'నీటిని పొదుపుగా వాడుకోండి' అంటూ బాధ్యత మళ్లింపు
- తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే మున్సిపల్ పాలన ఏం చేస్తోంది?.. సమాధానం చెప్పాలంటున్న పట్టణవాసులు ఆగ్రహం





మిగతా 2లో

## సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అండ

చేనేత కార్మికులు 'నేతన్న సేవలో' పథకానికి అర్హత సాధించడం సంతోషకరమన్నారు. అర్హులైన చేనేత కార్మికు లకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం మంజూరైందని, సోమ వారం వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానుందని తెలిపారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం సామాజిక భద్రతా పింఛన్ల ద్వారా అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యా ర్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, వార్డు ఇన్‌చార్జి ఎల్లప్ప తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొంతెండుతోంది...నీటి కష్టాలు పట్టవా..? ప్రజల గోడు వినిపించదా..?

రాయదుర్గం ఆగష్టు 9 మనంన్యూస్ : పట్టణంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రతరమవుతున్నా మున్సిపల్ యంత్రాంగం మాత్రం తాత్కాలిక చర్యలకే పరిమితమవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనేకల్ ఎస్.ఎస్. ట్యాంక్‌లో నీటిమట్టం అడుగంటడంతో ప్రస్తుతం చాలా తక్కువ మోతాదులోనే నీటిని పంపింగ్ చేస్తున్నామని మున్సిపల్ అధికారులు ప్రకటించారు. దీంతో పట్టణ ప్రజలకు అవసరమైన పరిమాణంలో నీటిని సరఫరా చేయడం సాధ్యం కావడం లేదని తెలిపారు. హెచ్.ఎల్.సి. కాలువకు నీరు వచ్చే వరకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని కమిషనర్ ప్రకటించారు. అయితే ప్రజలకు తాగునీరు అందించడంలో ముందస్తు ప్రణాళిక, ప్రత్యామ్నాయ నీటి వనరుల ఏర్పాటు, అత్యవసర చర్యలు ఎక్కడని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సమస్య వచ్చిన తర్వాత ట్యాంకర్లను ఏర్పాటు చేయడం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం కాదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించడం సరే.. కానీ ప్రజల అవసరాలకు సరిపడా నీటిని అందించేందుకు మున్సిపాలిటీ తీసుకున్న శాశ్వత చర్యలు ఏమిటో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో పాలకులు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పట్టణవాసులు అంటున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కూడా అన్ని ప్రాంతాలకు సమానంగా, నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోగలరని నమ్మకం ఏంటి? సమాధానం చెప్పాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేనిమున్సిపల్ పాలనఎందుకని ప్రజలునిలదీస్తున్నారు. తాత్కాలిక ప్రకటనలు, ట్యాంకర్లతో సమస్యను కప్పిపుచ్చకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.





## మహిమాన్వితులు బెహలూల్ షా ఖాద్రీ బాబా

పెనుకొండ ఆగస్టు 9 మనం న్యూస్ : పట్టణంలోని 44వ జాతీయ రహదారి ప్రక్కన వెలసిన హజ్రత్ సయ్యద్ బెహెలుల్ షా ఖాద్రీ షహీద్ దర్గా ఉత్సవాలు ఈనెల 11నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏడాది తరహాలోనే ముస్లిం క్యాలెండర్ ప్రకారం సఫర్ మాసంలో అనగా ఈనెల 12న తెల్లవారు జామున గంధం మహోత్సవం దర్గా పీఠాధిపతి ఆదోని షక్ షా వలీ ఆధ్వర్యంలో జరగనుంది. కులమతాలకు అతీతంగా భక్తులు బెహలుల్ షా బాబాను దర్శించుకుంటారు. 11న జెండా ఆవిష్కరణ, 12న గంధం,13న దీపారాధన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. 12న గంధం సంధర్బంగా దర్గా కమిటీ, పీఠాధిపతి ఆధ్వర్యంలో అల్ట్రా విజన్ ఆస్పత్రి వైద్య బృందం సహకారంతో ఉచితంగా దర్గా ఆవరణంలో కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రసాదాల పంపిణీ ఉంటుందని వారు తెలిపారు. 1197లో బాబా సమాధి:ఇరాన్ దేశంలోని సీస్తాన్ పట్టణానికి చెందిన బెహలూల్ షా బాబా చిన్నప్పటి నుంచి ఆధ్యాత్మిక సేవలో తరిస్తూ తన గురువు ఆజ్ఞానుసారం భారతదేశానికి వచ్చి మతసామరస్యానికి కృషి చేసినట్లు చరిత్ర చెబుతోంది. 1197లో బాబా పెనుకొండ సమీపంలోని అటవీ ప్రాంతంలో సమాధి అయ్యారు. అప్పట్లో ప్రజలు ఎక్కువగా క్రూర మృగాలు దొంగతనాల బారిన పడేవారని స్వామి సమాధిని పూజించుకుంటే మహిమతో వారు సురక్షితంగా బయటపడే వారని అదే విధంగా రోడ్డుపై వెళ్ళే వాహనదారులు భక్తితో దర్గా వద్ద ఆపి ఇక్కడ లభించే నీరు అగరబత్తీలు తీసుకుని వెళితే సురక్షితంగా తమ గమ్య స్థానాలు చేరుకునే వారు. దర్గా వెనుక భాగంలో ఉన్నట్టు వంటి షఫా కుంటలో లభించే నీటిని సేవిస్తే సర్వ రోగాలు నయం అవుతాయన్న నమ్మకంతో బాటిళ్లలో సదూర ప్రాంతాలకు నీటిని భక్తులు తీసుకు వెళుతుంటారు. దర్గా వద్ద ఉన్న పాముల పుట్టకు చరిత్ర ఉంది ప్రతి ఏడాది గంధం సమయంలో ఆ సర్పం సమాధి వద్దకు వచ్చి హాజిరీ ఇచ్చి వెళుతోంది దీంతో పుట్టకు పాలు పోసి అగరబత్తీలు వెలిగిస్తారు.

# గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా బాల్యవివాహాల నిర్మూలనకు ప్రభుత్వానికి సహకరించాలని, క్షేత్రస్థాయిలో ఆయా గిరిజన ప్రాంతాల గ్రామాలలో ఉత్సవ వేడుకలు జరిగినప్పుడు గ్రామ దేవత సమక్షంలో బాల్య వివాహాలు జరిపించమని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞను పూనుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా గిరిజనలు అంటే ఒక ప్రత్యేక భావన ఉంటుందని, వారందరికీ కూడా ప్రత్యేకమైన కట్టుబాట్లు, ఆచారాలు, అలవాట్లు ఉంటాయని, ఇక్కడున్న వారందరికీ ఒక ప్రత్యేకత ఉంటుందని, మీరు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన మీతో పాటు మీ సాంప్రదాయాలను కట్టుబాట్లను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చదువుతున్న పిల్లలు ఎంతమంది ఉన్నా వారందరికీ తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి రూ.15000 మంజూరు చేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు, స్కిల్ డెవలప్మెంట్, ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అవసరాలను గుర్తించి గిరిజన ప్రజల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం 100 శాతం రాయితీతో మరియు 10 ఎకరాల్లోపు ఉన్న ఇతర రైతులకు 90% రాయితీతో ఏపీఎంఐపి ద్వారా సూక్ష్మ సేద్య పరికరాల మంజూరు చేస్తున్నదని చిన్న, సన్న కారు పెద్ద కారు రైతులకు 50 శాతం రాయితీతో స్ప్రింకర్లను అందిస్తున్నట్లు తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు జరిగాయని అర్హులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం అమలవుతున్నదని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం, ప్రకృతి వ్యవసాయం, ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెంపొందించుకొని లబ్ధి పొందాలని సూచించారు. నిరుద్యోగులైన బి.ఈ.డి, టిటిసి చేసిన గిరిజన యువతి యువకులకు ఉచితంగా డీఎస్సీ 2024 కోచింగ్ ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. అటవీభూములు సాగులో ఉన్న గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు, గిరిజన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసులు అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ప్రభుత్వ చట్టాల పైన గిరిజనులకు అవగాహన ఉండాలని ఆదివాసుల జీవన విధానం సమాజానికి ఆదర్శం కావాలని అలాగే సాంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని తెలిపారు. ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి సంస్కృత పరిరక్షణ కోసం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వారి మాతృభాషలో సులభంగా అర్థమయ్యేలా బోధించి తద్వారా డ్రాపవుట్ రేట్ ను తగ్గించడం కోసం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుని అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లాలో కూడా జిల్లా కలెక్టర్ గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు కొనియాడారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న గిరిజన ప్రజల అనేక సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మన జిల్లా కలెక్టర్ వారి పనితీరు పట్ల అనేక సందర్భాల్లో ప్రశంసించారని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కలెక్టర్ కు గిరిజన ప్రజల తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. గిరిజనులు విద్యాపరంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల జీవితాల్లో వెలుగు రేఖలు నింపడానికి ప్రోత్సహిస్తున్నదని, అర్హులకు ఉపకార వేతనాలు మంజూరు చేయడంతో పాటు రైతు భరోసా పథకం కింద గిరిజన రైతుల భూములకు ఏడాదికి పెట్టుబడి మంజూరు తద్వారా గిరిజన రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల వ్యక్తిగత ఆవాస స్థితిగతులను మెరుగుపరిచే దిశగా సంక్షేమ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. -- గిరిజన సమస్యలు పరిష్కరించాలని వినతి :. జిల్లాలోని గిరిజన తండాలు కాలనీలు , గురుకుల పాఠశాలలు, బాల బాలికల హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలను గుర్తించి ఖాళీలను భర్తీ చేయాలని, క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి ఆయా గ్రామాలలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, సాంస్కృతిక గిరిజన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, ప్రిన్సిపాల్ లు మసూద్ వలి, ప్రవీణ్ కుమార్, కేశవ నాయక్, జిల్లా డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే ముసలయ్య మోహన్ మరియు గిరిజన సంఘాల నాయకులు పోలా మహేష్, సాకే వీరాంజనేయులు, మహేష్ నాయక్ బంజారా సంగ అధ్యక్షులు శివ శంకర్ నాయక్, అశ్వర్థ నాయక్, శ్రీమతి కావేటి ఉమా మహేశ్వరీ, సాకే ముసలయ్య, మల్లికార్జున నాయక్, ముత్యాలమ్మ, రవి కుమార్ నాయక్, పాల్యా రామాంజనేయులు నాయక్, రాజేష్ నాయక్, పామిడి రమేష్ నాయక్, సురేష్ నాయక్, సాకే గాయత్రి , తదితరులు పాల్గొన్నారు.

## 7, కేసులలో నిందితుడు...రౌడీ షీటర్ షేక్ ముజాహిద్ ఏ ముజ్జుపై పిడి యాక్ట్ ప్రయోగం...

- కడప సెంట్రల్ జైలుకు తరలింపు...
- నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ ప్రయోగించడంతోపాటు పోలీస్ శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటాం..
- డిఎస్పి శివన్నారాయణ స్వామి



**కదిరి రూరల్ ఆగస్టు 9 మనం న్యూస్:** ప్రజాశాంతి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వరుస నేరాలకు పాల్పడుతున్న రౌడీ షీటర్ షేక్ ముజాహిద్ అలియాస్ ముజ్జు పై ఆంధ్రప్రదేశ్ డేంజరస్ యాక్టివిటీస్ చట్టం, 1986 ప్రకారం పి.డి. యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసి అనంతరం అతడిని కడప కేంద్ర కారాగారానికి తరలించినట్లు కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి వెంకటేశ్వర్లు తో కలిసి కదిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు , నిందితుడు కదిరి పట్టణం గాంధీనగర్ కు చెందిన డ్రైవర్‌షేక్ ముజాహిద్ ఏ ముజ్జు వరుస నేరాలతో ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తూగత రెండు సంవత్సరాలుగా, అనేక నేర్నాలకు పాల్ప డుతూ నిందితుడు ముజాహిద్ హత్యాయత్నం, గాయ పరచడం, బెదిరింపులు, బలవంతపు వసూళ్లు తదితర తీవ్ర నేరాలకు పాల్పడినట్లు కేసులు నమోదయ్యాయనీ డి.ఎస్.పి తెలిపారు. పలుమార్లు చట్టపరమైన చర్యలు ఎదుర్కొన్నప్పటికీ తన నేరప్రవృత్తిని కొనసాగిస్తూ ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా వ్యవ హరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందనీ. నిందితుడిపై 7 క్రిమినల్ కేసులు నమోదయ్యాయనీ ఆయన తెలిపారు. నిందితుడు పునరావృత నేరప్రవృత్తి నేపథ్యంలో పి.డి. యాక్ట్. అరెస్టు, రిమాండ్, బెయిల్, కౌన్సెలింగ్ వంటి చట్టపరమైన , నిరోధక చర్యలు తీసుకున్నప్పటికీ నిందితుడు నేర కార్యకలాపాలను కొనసాగించినట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ నేపథ్యంలో అతడిని ఆంధ్రప్రదేశ్ డేంజరస్ యాక్టివిటీస్ చట్టం, 1986లోని సెక్షన్ 2జి ప్రకారం గూండాగా పరిగణించారనీ. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్బంధ ఉత్తర్వులు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా పోలీసు శాఖ సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం, ఆంధ్రప్రదేశ్ డేంజరస్ యాక్టివిటీస్ చట్టం, 1986 లోని సెక్షన్ 3, 2జి కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజాశాంతి పరిరక్షణే ప్రధాన లక్ష్యం నిందితుడి నేర కార్యకలాపాలను నియంత్రించి, భవిష్యత్తులో ప్రజాశాంతి, శాంతి భద్రతలకువిఘాతంకలిగించే చర్యలకు పాల్పడకుండా నిరోధించడమే పి.డి. యాక్ట్ అమలు ఉద్దేశమని ఆయన తెలిపారు. గతంలోనూ పి.డి. యాక్ట్ కింద కదిరి ప్రాంతంలో ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా వ్యవహరించిన పలువురిపై గతంలోనూ పి.డి. యాక్ట్ కింద చర్యలు తీసుకుని కడప కేంద్ర కారాగారానికి .షేక్ అబూ బకర్. కోలేపల్లి అంజాద్ ఖాన్ అలియాస్ మెగా అంజాద్. బంగారు బాల మురళి క్రిష్ణ అలియాస్ బాలులను తరలించినట్లు ఆయన తెలిపారు. నేర నియంత్రణపై పోలీసుల ప్రత్యేక దృష్టి సాధిస్తున్నారని,కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇదే తరహా నేరాలకు పాల్పడుతున్న మరికొందరిని పోలీసులు ఇప్పటికే గుర్తించారనీ. వారి కార్యకలాపాలపై నిఘా కొనసాగిస్తూ, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ ,జిల్లా మేజిస్ట్రేట్ కు ప్రతిపాదనలు పంపనున్నట్లు ఆయనతెలిపారు. కదిరిప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణ,ప్రజలకుసురక్షితవాతావరణం కల్పించడం లక్ష్యంగా నేరస్థులపై చట్టపరమైన కఠిన చర్యలునిరంతరంకొనసాగుతాయనికదిరి డి.ఎస్.పి శివ నారాయణ స్వామి తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి శివ నారాయణస్వామి తో పాటు పట్టణ సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై బాబ్జాన్ లు పాల్గొన్నారు.



# ఎన్నికల వేళ 'సహకారం...ఇప్పుడు 'సమన్వయం' ఎక్కడ..?

▪ ఎన్నికల్లో కలిసిన అడుగులు...ఇప్పుడు వేర్వేరు దారులా..? ▪ ధర్మవరంలో కూటమికి 'దూరం' ముప్పు.. ▪ లోకల్ పోరుకు ముందే కూటమిలో లుకలుకలు..!
▪ టీడీపీకి బలమైన కేడర్ ఉంది...బీజేపీకి ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యం ఉంది..! ▪ టీడీపీ-బీజేపీ మధ్య పెరుగుతున్న గ్యాప్‌పై రాజకీయ వర్గాల్లో చర్చ..



**ధర్మవరం ఆగస్టు 9, మనంన్యూస్ :** సార్వత్రిక ఎన్నికల సమయంలో ఒక్కటై నడిచిన కూటమి అడుగులు... ఇప్పుడు ధర్మవరం నియోజకవర్గంలో తడబడుతున్నాయా..? టీడీపీ-బీజేపీ మధ్య అంతర్గతంగా పెరుగుతున్న దూరం స్థానిక రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. అధికారిక కార్యక్రమాల్లో ఇరు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ఒకే వేదికపై కనిపించక పోవడం, ముఖ్యంగా తెదేపా పార్టీకి కంచుకోటగా ఉన్న ధర్మవరం టీడీపీనియోజకవర్గ ఇన్‌చార్జిపరిటాలశ్రీరామ్‌కొన్ని కార్యక్రమాలకు దూరంగా ఉండటం చర్చకు దారితీస్తోంది.
ఎన్నికల వేళ 'సహకారం'... ఇప్పుడు 'సమన్వయం' ఎక్కడ...?

**టీడీపీ వర్గాల్లో అసంతృప్తి...** సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం నుంచి బీజేపీ అభ్యర్థిగా సత్యకుమార్ యాదవ్ పోటీ చేసిన సమయంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ కూటమి అభ్యర్థి విజయానికి సహకరించారు. టీడీపీ--బీజేపీ కేడర్ సమన్వయంతో పనిచేసింది.అయితే ఎన్నికల అనంతరం స్థానిక రాజకీయ సమీకరణాల్లో మార్పులు చోటుచేసుకున్నాయన్న చర్చ మొదలైంది. ముఖ్యంగా గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కొందరు నాయకులకు బీజేపీలో ప్రాధాన్యత పెరగడం, ప్రభుత్వ పాలనలో వారికి అవకాశం కల్పించడంపై టీడీపీ వర్గాల్లో అసంతృప్తి ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఇది క్రమంగా నాయకుల మధ్య సమన్వయ లోపానికికారణమవుతోందా..?లేక ఇది కేవలం రాజకీయ అపార్థమా..? అనేది ప్రస్తుతానికి స్పష్టత లేని అంశమే అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం చర్చకు కొదవలేదు.

**చేనేత దినోత్సవం...** గైర్హాజరీకి రాజకీయ రంగు... ఇటీవల చేనేత దినోత్సవం సందర్భంగా ధర్మవరంలో భారీ కార్యక్రమం జరిగింది. మంత్రి సత్యకుమార్ యాదవ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. అయితే టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ హాజరు కాకపోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.మరోవైపు టీడీపీ శ్రేణులు ముందుగానే కార్యక్రమ ప్రదేశానికి చేరుకుని నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేసి వెళ్లడం కూడా రాజకీయంగా పలు ఊహాగానాలకు కారణమైంది. ఒక కార్యక్రమానికి ఎవరు వచ్చారు...? ఎవరు రాలేదు...? అన్నది సాధారణంగా చిన్న విషయం కావచ్చు. కానీ కూటమి రాజకీయాల్లో కీలక స్థానాల్లో ఉన్న నాయకుల విషయంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటే వాటికి రాజకీయ అర్థాలు వెతకడం సహజమే.

**పరిటాల శ్రీరామ్‌కు కేడర్ బలం..** .ధర్మవరం నియోజక వర్గంలో టీడీపీకి కంచుకోటగా ఉంది. ఆ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు పరిటాల శ్రీరామ్ ఇన్చార్జి బాధితులు స్వీకరించడంతో మరింత రెట్టింపుగా ఆ పార్టీ క్యాడర్ పని చేస్తుంది. సంస్థాగత బలం ఇటీవలి పార్టీ కార్యక్రమాల్లో స్పష్టంగా కనిపించిందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మహానాడు కార్యక్రమాలను ప్రతి నియోజకవర్గంలో నిర్వహించే క్రమంలో ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా మూడో స్థానంలో నిలిచిందని టీడీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను



ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహించిన ఇంటింటా ప్రచారంలోనూ ధర్మవరం నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఈ పరిణామాలు ధర్మవరంలో టీడీపీ కేడర్ ఇంకా చురుకుగానే ఉందనే సంకేతాలను ఇస్తున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**అధికారంలో కూటమి...** కానీ స్థానికంగా 'స్థానం' కోసం పోటీ..?ఇక్కడే అసలు రాజకీయ ప్రశ్న మొదలవుతోంది. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీలుగా టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పనిచేస్తున్నప్పటికీ, నియోజకవర్గ స్థాయిలో నాయకత్వ ప్రాధాన్యత, కేడర్‌కు



దక్కుతున్న గుర్తింపు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు లభిస్తున్న అవకాశాలు వంటి అంశాలు రెండు పార్టీల మధ్య దూరానికి కారణమవుతున్నాయన్న చర్చ ఉంది.టీడీపీకి బలమైన కేడర్ ఉంది. బీజేపీకి ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యం ఉంది. ఈ రెండు బలాలు కలిస్తే కూటమికి అది పెద్ద రాజకీయ ఆస్తి. కానీ ఇదే బలాలు పరస్పర పోటీగా మారితే ప్రతిపక్షానికి అది అవకాశంగా మారే ప్రమాదం ఉంది.

**గతంలో టిడిపి నుంచి మంత్రికి ఎదురు...** మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున నియామకంలో మంత్రి సత్య కుమార్‌యాదవ్‌కుతెలుగుదేశంపార్టీ శ్రేణులు వ్యతిరేకంగా తమ కార్యాలయం వద్ద నినాదాలు కూడా చేశారు. రోడ్డుపై బైఠాయించి మంత్రి కాన్వాయ్ ని కూడా అడ్డుకున్నారు. ఏమి చేసేదిలేక మంత్రి సత్య కుమార్ యాదవ్ కమీషనర్ మల్లికార్జున ఇక్కడి నుంచి బదిలీ చేయించారు. అప్పటినుంచి ఇరు పార్టీల మధ్య సమన్వయం లేక ఎవరికి వారే యమునా తీరు అన్న చందంగా ధర్మవరంలో పరిపాలన కొనసాగుతుంది.

**కేతిరెడ్డి వ్యూహం...** ఖాళీని పూడ్చే ప్రయత్నమా...?ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తనదైన రాజకీయ శైలిలో ప్రజా సమస్యలను ముందుకు తీసుకొస్తున్నారు. నిరాహార దీక్షలు, నిరసనలు, వివిధ రాజకీయ వర్గాలతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల్లో తను బలపర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కూటమిలో



అంతర్గత విభేదాలు పెరిగితే ప్రతిపక్షానికి సహజంగానే రాజకీయ స్థలం ఏర్పడుతుంది. ఆ అవకాశాన్ని కేతిరెడ్డి ఎంతవరకు ఉపయోగించుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. తనకున్న క్యాడర్ దెబ్బతినకుండా అందరితో మమేకమై పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**స్థానిక ఎన్నికలే 'ట్మస్ టెస్ట్'!** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ధర్మవరం కూటమి రాజకీయాలకు కీలక పరీక్ష కానున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి కోసం కలిసి పనిచేసిన టీడీపీ-బీజేపీ, జనసేన కేడర్ స్థానిక ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో సమన్వయం కొనసాగిస్తుందా? అభ్యర్థుల ఎంపిక సమయంలో మూడు పార్టీల మధ్య అవగాహన ఎలా ఉంటుంది? స్థానిక పదవుల పంపకంలో ఏకాభిప్రాయం సాధ్యమవుతుందా? అనే ప్రశ్నలకు ఎన్నికలే సమాధానం చెప్పనున్నాయి.

**గ్యాప్' పెరిగితే లాభం ఎవరికి.?** ప్రస్తుతానికి టీడీపీ-



బీజేపీ మధ్య ఉన్న దూరం బహిరంగ రాజకీయ పోరుగా మారిందని చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. అయితే నాయకులు, కార్యకర్తల స్థాయిలో సమన్వయం తగ్గుతున్నదన్న చర్చ మాత్రం ధర్మవరం రాజకీయాల్లో వినిపిస్తోంది. ఈ దూరం ఇలాగే కొనసాగితే దాని ప్రత్యక్ష లాభం ప్రతిపక్షానికి దక్కే అవకాశం ఉంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కేడర్ స్థాయిలో ఓట్ల బదిలీ, పరస్పర సహకారం కీలకం కానున్న నేపథ్యంలో కూటమి నాయకత్వం ఈ అంశాన్ని ఎంత త్వరగా పరిష్కరిస్తుందన్నదే అసలు ప్రశ్న. ధర్మవరం రాజకీయాల్లో ప్రస్తుతం పరిస్థితి స్పష్టంగా ఒక సందేశాన్ని ఇస్తోంది- ఎన్నికల్లో గెలిపించిన కూటమి బంధం అధికారంలోనూ అదే స్థాయిలో కొనసాగాలంటే కేవలం నాయకుల మధ్య అవగాహన సరిపోదు... కేడర్ మధ్య కూడా సమన్వయం అవసరం. లేకపోతే... 'కూటమి'గా ఉన్నా, 'కలిసి' పోరాడలేని పరిస్థితి వస్తే ధర్మవరం రాజకీయ సమీకరణాలు అనూహ్య మలుపు తిరిగే అవకాశముంది

# చెదిరిన బంధాలలో...మళ్లీ వెలిగిన దీపాలు..!

▪ మాటలతో మారిన మనసులు.. మళ్లీ ఒక్కటైన 39 కుటుంబాలు ▪ పిల్లల భవిష్యత్తు కోసం.. ఒక అడుగు వెనక్కి..



**ధర్మవరం ఆగస్టు 9, మనంన్యూస్:**
ఒక్కసారి తెగిపోయిన బంధం మళ్లీ కలవడం అంత సులువు కాదు. కోపం, అపార్థం, అహం, ఇతరుల మాటలు.. ఇలా చిన్న చిన్న కారణాలే కొన్నిసార్లు దాంపత్య జీవితాలను కుదిపేస్తాయి. నిన్నటి వరకు కష్టసుఖాల్లో తోడుగా ఉన్న భార్యాభర్తలు.. ఒక్కసారిగా పరస్పరం దూరమవుతారు. ఆ దూరం చివరకు విడాకుల వరకు వెళ్తుంది. కానీ ఓఆత్మీయమైన మాట, ఓఓదార్పు, ఓ పెద్ద మనసు.. ఆ బంధాన్ని మళ్లీ నిలబెట్టగలవు. అలాంటి మానవీయ ప్రయత్నానికి ధర్మవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లోని ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ వేదికగా నిలుస్తోంది.
39 కుటుంబాల్లో మళ్లీ వెలిగిన దీపాలు...శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న కుటుంబ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా 2026 జనవరి నుంచి ఆగస్టు 8వ తేదీ వరకు మొత్తం 50 మంది భార్యాభర్తలకు కౌన్సిలింగ్ డి.ఎస్.పి జగన్నాథరావు, సిఐ రెడ్డప్ప, న్యాయవాది త్రిపుర సుందరి, భార్గవి,ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాభవాని,విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు చలపతి, పాత్రికేయుడు రాఘవ బృందం చేత కౌన్సిలింగ్ అందించగా, 39 కుటుంబాలను తిరిగి ఒక్కటి చేశారు. జిల్లాలోనేఈ కార్యక్రమంముందంజలో నిలవడం విశేషం. ఇక్కడ పోలీసులది కేవలం చట్టాన్ని చెప్పే పాత్ర కాదు.. చెదిరిపోతున్న కుటుంబాలను చక్కదిద్దే ఆత్మీయత కూడా. భార్యాభర్తల మధ్యఏర్పడినమనస్పర్థలకు కారణా లను తెలుసుకుని, ఒకరి మాట మరొకరు వినేలా చేసి, చిన్న చిన్నతప్పులనుగుర్తుచేస్తూ,ప్రేమాభిమానా లతో కలిసి జీవించాల్సినవిలువనుఅర్థమయ్యేలా కౌన్సిలింగ్ ఇస్తున్నారు.
పెళ్లి అంటే రెండు మనసుల కలయిక...మన సంస్కృతిలో వివాహం అంటే ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు.. రెండు కుటుంబాల అనుబంధం. పెద్దల ఆశీస్సులతో, బంధుమిత్రుల సమక్షంలో అంగరంగ వైభవంగా వివాహం జరిపి, వందేళ్ల పాటు పిల్లాపాపలతో సుఖసంతోషాలతో జీవించాలని పెద్దలు కోరుకుంటారు. కాలం మారడంతో కులమత భేదాలకు అతీతంగా ప్రేమ వివాహాలు చేసుకుని, పెద్దల అంగీకారం లేకపోయినా కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న యువత కూడా ఉంది. అయితే ఆ తర్వాత ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలు, అపార్థాలు, పరస్పర నిందలు కొన్నిసార్లు ఆ బంధాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నాయి.
పిల్లల భవిష్యత్తు కోసం.. ఒక అడుగు వెనక్కి... భార్యాభర్తల మధ్య గొడవ జరిగినప్పుడు గెలుపు ఎవరిదన్నది కాదు.. కుటుంబం నిలవడం ముఖ్యం. తల్లిదండ్రుల మధ్య కలహాల ప్రభావం ఎక్కువగా పడేది పిల్లలపైనే. అందుకే కౌన్సిలింగ్ కేంద్రంలో దంపతులకు వారి బంధంతో పాటు పిల్లల భవిష్యత్తును కూడా గుర్తు చేస్తున్నారు.ఇతరులు చెప్పిన మాటలను నమ్మి, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాంతం బాధను మిగిల్చవచ్చని వివరిస్తున్నారు. ఒకరినొకరు అర్థం చేసుకోవాలని, తప్పులను క్షమించుకోవాలని, సమస్యలను మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు.
కన్నీళ్లు..ఈసారిఆనందభాష్పాలు.,.కౌన్సిలింగ్ అనంతరం విడిపోవాలని వచ్చిన దంపతులు.. చివరకు కలిసి ఇంటికి తిరిగి వెళ్తున్న దృశ్యాలు అక్కడి సిబ్బందికి సైతం భావోద్వేగాన్ని కలిగిస్తున్నాయి. కొందరి కళ్లలో బాధతో వచ్చిన కన్నీళ్లు.. చివరకు ఆనందభాష్పాలుగా మారుతు



న్నాయి.ఒక కుటుంబం కలిస్తే అది కేవలం ఇద్దరు మనుషులు కలిసినట్లు కాదు.. రెండు కుటుంబాలు, పిల్లల భవిష్యత్తు, ఎన్నో అనుబంధాలు మళ్లీ ఒక్కటైనట్లే. అందుకే పోలీసులఆధ్వర్యంలో సాగుతున్న ఈ కుటుంబ కౌన్సిలింగ్ కార్యక్రమం చట్టం కంటే మానవత్వం గొప్పదనే సందేశాన్ని చాటుతోంది. చెదిరే కుటుంబాన్ని కాపాడటం.. ఒక కేసును పరిష్కరించడం కాదు. ఒక జీవితాన్ని నిలబెట్టడం. ఒక బిడ్డ భవిష్యత్తును కాపాడటం. ఒక ఇంట్లో మళ్లీ నవ్వులు పూయించడం. ధర్మవరం ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ చేస్తున్న సేవకు అసలైన అర్థం ఇదే.

## ఘనంగా పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవం



**ధర్మవరం ఆగస్టు 9 మనంన్యూస్ :** పట్టణంలోని సాలేవీధిలో కొలువుదీరిన శ్రీ పెద్దమ్మతల్లికి ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని బోనాల ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అర్చకుడు వెంకటేష్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి పంచామృతాలతో పాటు విశేష మంగళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆషాఢ మాస బోనాల సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయపరిసరాలు సందడిగామారాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వం యొక్క లక్ష్యం



**నంబులపూలకుంట జూన్ 24 మనంన్యూస్ :** మండల పరిధిలో పంకమద్ది గ్రామం కదిరినియోజవర్గం అబ్జర్వర్ చెంచయ్య నాయుడు ఆయన ఇంటింటి కార్యక్రమం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం అం దిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం నాయకులు దండే రవి వంకమద్ది చెరువు క్రింద సాగుదాల్ని సమస్యలుఅడగగా ఎల్‌నిన్ ప్రభావం ఎక్కువగా ఉంది అలాంటిపరిస్థితుల్లో కూడానిండుకుండ లాగాచెరువులో నీళ్లు ఉన్నాయి అంటే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆయన కృషి వల్ల ఆంధ్ర నివా కాలువ ద్వారా చెరువుకునీరు నింపడంతో ఎల్‌నినోప్రభావం ఉన్నా చెరువులో నీరు ఉన్నాయంటే సాగుదారులందరూ ఆనందంగా ఉన్నాం అంటే ఆయన కృషి ఫలమే అందుకేఆయనకు మా ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని తెలపడం జరిగింది. కార్యక్రమంలోరెడ్డప్ప,సాంబ,నరసింహులు,నాగేంద్ర,రవిరామాం జులు, జయ,శ్రీనివాసులు,దండేరెడ్డప్ప,గ్రామప్రజలుమొదలైనవారు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**ధర్మవరం, ఆగస్టు 9,మనంన్యూస్ :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్క రించుకుని ధర్మవరం పట్టణంలోని కేతిరెడ్డి కాలనీ (గా4)లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవరకొండ రమేష్ ఆధ్వ ర్యంలో ఎరుకుల కుటుంబాలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ రమేష్ మాట్లాడుతూ ఆదివాసీ, గిరిజనులు అడవుల్లో పుట్టి పెరిగి, ప్రకృతితో మమేకమై ధైర్యసాహసాలకు ప్రతీకలుగా నిలిచారనిఅన్నారు. ప్రపంచంలోని కళాకారుల కళాత్మకతకు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలుస్ఫూర్తిగానిలిచాయని పేర్కొన్నారు. గిరిజనుల సంస్కృతి, వారసత్వాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ లక్ష్మీనరసింహులు, సాకే లక్ష్మీనారాయణ, దేవరకొండ ప్రేమ్‌కుమార్, సాకే గంగాధర్, దేవరకొండ కుళ్లాయప్ప, సాకే పెద్దన్న, కుమార్, గుజ్జల ముత్యాలు, దేవరకొండ ప్రత్యూష, రాధమ్మ, సాకే ఉమాదేవి, గుజ్జల గంగమ్మ, దేవరకొండ కుమారి, సాకే రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు



# బాలుడి వైద్యానికి దాతలే దిక్కు!

- రూ.6 లక్షల వరకు ఖర్చు.. అప్పుల ఊబిలో కళాకారుడి కుటుంబం
- బెంగళూరులో మెరుగైన చికిత్సకు ఆర్థిక సాయం చేయాలని వేడుకోలు





**డి.హీరేహాల్ ఆగస్టు 9 మనం న్యూస్:** పేద కళాకారుడి కుటుంబానికి కష్టాలు ఎదురయ్యాయి. రాయదుర్గం నియోజకవర్గం డి.హీరేహాల్ మండలం సోమలాపురం గ్రామానికి చెందిన మాదిగ దుర్గప్ప కుమారుడు జీవన్‌ప్రీత్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక ఎం.పి.పి. పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న బాలుడికి పిరుదుల మధ్య భాగంలో ఇన్ఫెక్షన్ సోకడంతో శస్త్రచికిత్స చేయించారు. అనంతరం గాయం తీవ్రంగా మారడంతో మెరుగైన వైద్యం అవసరమని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటికే బాలుడి వైద్యానికి సుమారు రూ.5 నుంచి రూ.6 లక్షల వరకు ఖర్చు చేయడంతో కుటుంబం అప్పుల పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. కిమ్స్ సవీర ఆసుపత్రిలో చికిత్స చేయించినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదని తెలిపారు. బెంగళూరులో మెరుగైన వైద్యం చేయించాల్సి ఉన్నప్పటికీ ఆర్థిక స్థోమత లేక నెల రోజులుగా బాలుడిని ఇంటివద్దే ఉంచాల్సి వస్తోందని కన్నీటి పర్యంతమయ్యారు. తోటి కళాకారుల చేయూత... బాలుడి పరిస్థితి తెలుసుకున్న తోటి కళాకారులు, స్నేహితులు తమ వంతు సహాయ సహకారాలుఅందించేందుకు ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని సోమలాపురం ఎంపీటీసీ మొండి మల్లికార్జున దృష్టికి తీసుకెళ్లారు. బాలుడి పరిస్థితిని రాయదుర్గంఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లి, మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారుసీఎం దృష్టికి తీసుకెళ్లాలని వినతి... చిన్నారి పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరఫున అవసరమైన వైద్య సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. దాతలు, ప్రజాప్రతినిధులు స్పందించి జీవన్‌ప్రీత్ వైద్యానికి ఆర్థికంగా అండగా నిలవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గుమ్మేపల్లిలో ఘనంగా ఇంటింటికి తెలుగుదేశం''కార్యక్రమం : డేగల కృష్ణమూర్తి



**సింగనమల ఆగస్టు 9 మనంన్యూస్ :** శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశానుసారం, శింగనమల మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు అనంతపురం తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి డేగల క్రిష్ణమూర్తి క్లస్టర్ 3 ఇంచార్జ్ ముంతా నరేష్ ఆధ్వర్యంలో శిశీగనమల మండలం క్లస్టర్ 3గుమ్మేపల్లి గ్రామము 53వ బూతులో ఇంటింటికి తెలుగు దేశం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ పార్టీ నాయకులు,కార్యకర్తలుఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలపై కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందనిఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డేగల శ్రీనివాసులు డేగలలక్ష్మయ్య కొయ్యగూర పెద్దన్న డేగల హరీష్ వడ్డే రామాంజనేయులు బండి ఎర్రి స్వామి కురువ ఓబుల పతి ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున గండే శ్రీనివాసులు పెద్ద ఒబయ గండి కృష్ణయ్య మల్లికార్జున అంగటి రమణ రవికుమార్ శివయ్య వడ్డే నల్లప్ప బెస్త రంగయ్య బెస్త శేఖర్ బెస్తశివయ్య బెస్త రామాంజనేయులు డేగలసూర్యనారాయణబెస్త నారాయణ స్వామి డేగల పెద్ద ఓబులేసు డేగల కిరణ్ బెస్త నరేష్ బాలబ్రహ్మం ఆచారి బోయ రమణ గోవర్ధన్ రెడ్డి ఆది రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక విశేష పూజలు

– దేవస్థానం ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి



**అమరాపురం,ఆగస్టు 09, మనంన్యూస్:** అతిపురాతనమైన,నొళంబరాజులు పాలించిన, ప్రసిద్ది శైవక్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి ఆషాడ మాసం ఆఖరి ఆదివారం సందర్భంగా ప్రత్యేక విశేష పూజలు నిర్వహించినట్లు దేవస్థానం అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయంస్వామి వారికివివిధఅభిషేకములు, పంచా మృతాభిషేకం జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలోఈ ప్రాంతవాసులేకాకుండా కర్ణాటక, ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు

– దేవస్థానం ఇఓ నరసింహరాజు



**అమరాపురం,ఆగస్టు 09,మనంన్యూస్:** నేడు సోమవారం అమరాపురం మండలం ప్రసిద్దిగాంశీచిన శైవ క్షేత్ర త్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు దేవస్థానం ఇఓ నరసింహరాజు,దేవస్థానం ఉత్సవ కమిటి చైర్మన్ కె.కరేగౌడ్ లు తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ స్వామి వారి శాశ్వత హుండీలను నేడు సోమవారం ఉదయం 11గంటలకు హుండీ లెక్కింపు నిర్వహించనున్నందున హేమావతి గ్రామస్తులు,భక్తులు,పోలీసులు,ప్రింట్ అండ్ ఎల్రక్టానిక్ మీడియా వారు తమ వంతు బాధ్యతగా సహకరించాల్సిందిగా వారు కోరారు.


## మెగా యూత్ ఫోర్స్ హిందూపురం పట్టణ అధ్యక్షుడిగా కిషోర్ తేజాస్



**హిందూపురం ఆగస్టు 9 (మనంన్యూస్) :** మెగా యూత్ ఫోర్స్ హిందూపురం పట్టణ అధ్యక్షుడిగా జనసేన పార్టీ నాయకుడు కిషోర్ తేజాస్ నియమితులయ్యారు. ఈ మేరకు మెగా యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు భవాని రవికుమార్, రాయలసీమ కన్వీనర్ చక్రవర్తి (చక్రి), జిల్లా కన్వీనర్ హిమామ్ హుస్సేన్ చేతుల మీదుగా కిషోర్ తేజాస్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మెగా యూత్ ఫోర్స్ నాయకులు మాట్లాడుతూ యువతను సమాజ సేవ వైపు ప్రోత్సహించడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువతలో సేవా భావాన్ని పెంపొందిస్తూ, సామాజిక కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేసేందుకు మెగా యూత్ ఫోర్స్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. హిందూపురం పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కిషోర్ తేజాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, రాయలసీమ, జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, హిందూపురం పట్టణంలో మెగా యూత్ ఫోర్స్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి సేవా కార్యక్రమాలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై స్పందించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు ప్రణాళికరూపొందిస్తామని కిషోర్‌తేజాస్ తెలిపారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకంతో హిందూపురం పట్టణంలో మెగా యూత్ ఫోర్స్ కార్యకలాపాలు మరింత విస్తృతం అవుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కిషోర్ తేజాస్‌కు పలువురు జనసేన నాయకులు, మెగా యూత్ ఫోర్స్ ప్రతినిధులు, యువత అభినందనలు తెలిపారు.

# నిజమైన ఆనందం ఎక్కడ ఉంది..?

– రమణ మహర్షి చెప్పిన అద్భుత సత్యం!



**మడకశిర,ఆగస్టు 09,మనంన్యూస్:** నేటి యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఆనందం కోసం పరుగులు తీస్తున్నారు. చేతి నిండా డబ్బు, పెద్ద ఇల్లు, విలాసవంతమైన జీవితం ఉంటేనే సంతోషం వస్తుందని చాలామంది భావిస్తారు.కానీ నిజమైన ఆనందం బాహ్య పరిస్థితుల్లో కాదు, మన మనస్తత్వంలోనే ఉందని భారతీయ తత్వవేత్తలు, మహనీయులు ఎప్పటి నుంచో చెబుతున్నారు. భగవాన్ రమణ మహర్షి చెప్పిన చిన్న కథ నిజమైన ఆనందం ఎక్కడ ఉందన్న గొప్ప జీవన సత్యం మనకు అర్థమయ్యేలా చేస్తుంది. ఒకసారి ఓ వ్యక్తి రమణ మహర్షిని ఆయన ఆశ్రమంలో కలిశారు. "కష్టసుఖాల్లో ఒకే విధంగా ఎలా ఉండగలం?" అని మహర్షిని ప్రశ్నించాడు. అందుకు మహర్షి ఓ చిన్న ఉదాహరణ చెప్పారు.ఒక పేద యువతి ఇళ్లలో పనులు చేసుకుంటూ జీవనం సాగించేది. ఆమె ఎప్పుడూ చిరిగిపోయిన పాత బట్టలే ధరించేది. ఆమె పరిస్థితిని చూసిన ఓ ధనవంతుడు ఖరీదైన కొత్త దుస్తులు కొనిచ్చాడు. ఆ ఊహించనికానుకతో ఆమెఎంతో ఆనంద పడింది. మరుసటి రోజు ఆ కొత్త దుస్తులు వేసుకుని స్నేహితులతో ఉత్సాహంగా గడిపింది. అయితే ఆ తర్వాతరోజుఆకొత్తదుస్తులను శుభ్రంగా మడతపెట్టి పెట్టెలో దాచుకుని, మళ్లీ తన పాత బట్టలే వేసుకుని పనికి వెళ్లింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... ఆమె ఆనందంలో ఏమాత్రం తేడా లేదు. కొత్త బట్టలు వేసుకున్న రోజున ఎంత సంతోషంగా ఉందో, పాత బట్టలు వేసుకున్న రోజూ అంతే ఉల్లాసంగా ఉంది. ఈ కథ ద్వారా రమణ మహర్షి చెప్పిన సందేశం ఒక్కటే... మన ఆనందం వస్తువులపై ఆధారపడకూడదు. పరిస్థితులు మారినా మనసు స్థిరంగా ఉండాలి.మితిమీరిన స్వార్థంతో అనర్థమే..సాధారణంగా మనిషి సుఖాన్ని వెంటనే అంగీకరిస్తాడు. కానీ కష్టాలు ఎదురైతే బాధ, నిరాశ, అసంతృప్తికి లోనవుతాడు. ఇదే జీవితంలో చాలా సమస్యలకు కారణమవుతోంది. ఇతరులతో పోలికలు మనశ్శాంతిని దూరం చేస్తాయి. మితిమీరిన స్వార్థం చివరికి అనర్థాలకే దారి తీస్తుంది. ఇతరులతో పోల్చుకోకుండా, మన విలువలను కాపాడుకుంటూ జీవించడం వల్లే నిజమైన సంతోషం లభిస్తుంది. సహనం ఉంటేనే ఇది సాధ్యం అవుతుంది.అవసరాలు వేరు... కోరికలు వేరు...ప్రతి మనిషికి అవసరాలు ఉంటాయి. అలాగే కోరికలూ ఉంటాయి. కానీ ఈ రెండింటి మధ్య తేడాను గుర్తించలేకపోవడమే చాలా సమస్యలకు మూలం. అవసరాలు పరిమితమైనవి..కోరికలు అపరిమితమైనవి. అనంతమైన కోరికలను తీర్చుకోవాలనే ఆరాటంలో కొందరు అడ్డదారులు తొక్కుతారు. తమ వద్ద ఉన్నదాన్ని ఆస్వాదించకుండా, లేనిదాని కోసం నిరంతరం పరుగులు పెడుతుంటార..సంపాదన పెరిగే కొద్దీ వ్యసనాలు, ఆడంబరాలకు అలవాటుపడి..చివరకు మనశ్శాంతి కోల్పోయి జీవితాన్ని క్లిష్టంగా మార్చుకుంటారు.సంతృప్తి సాధనతో వస్తుంది. జీవితంలో విజయం సాధించడం గొప్ప విషయమే. కానీ విజయంఒక్కటే సంతృప్తిని ఇవ్వదు. తృప్తిఅనేది మనసు ను శిక్షణ ఇవ్వడం ద్వారా వచ్చే గొప్ప గుణం.



**సమాచార సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్ట్ తమ్మడేపల్లి అమరాపురం మండలం**

## నిడగల్లు శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

– స్వామి దర్శనం కోసం విఐపీలు ప్రభుత్వ అధికారులు



**అమరాపురం,ఆగస్ట్ 09,మనంన్యూస్:** అతిపురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వేలసిన శ్రీ యోగా లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఆదివారం విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు.ఉదయం స్వామి వారికీ వివిధ అభిషేకంలు, పంచామృతాబిశేఖం జరిపి ప్రత్యేక అలంకరణ చేసి స్వామి వార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో కూర్చుండబెట్టి భక్తి శ్రద్దలతో ప్రాకారోత్సవం నిర్వహించి భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం మహా మంగళ హారతినిచ్చి,భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు. పావగడ, మధుగిరిలకు చెందిన ఏ డబ్ల్యూ ఇంజనీర్లు అనిల్ కుమార్,జయరాం, ప్రముఖులు పాలేగార లోకేష్,బెల్లిబట్లు బలరాం తదితరులు స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు.ఈ సందర్భంగా వారికి అర్చకులు శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులేకాక,కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పశువులు బలంగా ఉంటే.. రైతు బలంగా ఉంటాడు

– లేపాక్షి మండలం పులిమతి చెరువులో సామూహిక పశుగ్రాస పెంపకానికి శ్రీకారం



**లేపాక్షి, ఆగస్టు 9, మనంన్యూస్:** పశువులకు పశుగ్రాస కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు అప్రమత్తతలో భాగంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షి మండలం పులిమతి చెరువులో సామూహిక పశుగ్రాస పెంపకానికి అధికారులు, రైతులు శ్రీకారం చుట్టారు.తేమ శాతం ఉన్న చెరువుల్లో పశుగ్రాసం పెంచేందుకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను సుమారు 75 శాతం సబ్సిడీతో రైతులకు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోనే ప్రథమంగా లేపాక్షి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, తేమ శాతం ఉన్న చెరువుల్లో సామూహిక పశుగ్రాస పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.పులిమతి చెరువు పరిసర ప్రాంతాల్లో గ్రామసభలో నమోదు చేసుకున్న రైతులు సుమారు ఐదు ఎకరాల పరిధిలో ట్రాక్టర్లతో భూమిని దుక్కి దున్ని పశుగ్రాస విత్తనాలు వేశారు. పశువులకు తగినంత మేత లభిస్తే పాడిపరిశ్రమ బలోపేతం అవుతుందని, తద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో తేమ శాతం ఉన్న అనువైన ప్రతి చెరువులోనూపశుగ్రాసం పెంపకానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, జిల్లా నుంచి వచ్చిన వివిధ శాఖల అధికారులు, టీడీపీ మండల కన్వీనర్ అభిలాష్, జిల్లా ఉపాధ్యక్షులు మారుతీ ప్రసాద్, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు నరసింహప్ప, అశ్వత్ నారాయణ, జయకృష్ణారెడ్డి, ఎంపీటీసీ గంగాధర్, నాగరాజు, సతీష్ మూర్తి, రామాంజనేయులు, రమణ, శివానంద, శ్రీనివాసులు, వెంకటరమణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## లేపాక్షి అన్న ప్రసాద సేవా ట్రస్ట్‌కు విరాళం

– రిటైర్డ్ తహశీల్దార్ అలవాల రామయ్య దాతృత్వం



**లేపాక్షి, ఆగస్టు 9, మనంన్యూస్:** లేపాక్షి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర అన్న ప్రసాద సేవా ట్రస్ట్‌కు కర్నూలు జిల్లాకు చెందిన రిటైర్డ్ తహశీల్దార్ అలవాల రామయ్య ఆదివారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. తన తండ్రి వెంకట లక్ష్మీనారాయణ, భార్య సుభాషిని జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అన్నదాన సేవకు అందించినట్లు రామయ్య తెలిపారు.ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద సేవను నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు రామయ్యను శాలువాతో సత్కరించి, నంది మెమెంటోను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కరణం రాంప్రసాద్, వెచ్చం రవీంద్రనాథ్, వీరన్న, అంజన్‌రెడ్డి, హనుమంతు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యవిమర్శను శాస్త్రీయ స్థాయికి తీసుకుపోవాలి



▪ నెల్లుట్ల వేణుగోపాల్ ▪ మానవ సంబంధాల చిత్రణే సాహిత్యం : ఆచార్య రాచపాలెం ▪ ముగిసిన అరసం "సాహిత్య విమర్శ – పాఠశాల"

**అనంతపురం, ఆగష్టు 9 మనంన్యూస్ :** సాహిత్య విమర్శ ఒక మేధోప్రక్రియ, చర్చ, సంవాదం లాంటిదని, అభ్యుదయవాదులు సమిష్టికృషితో విమర్శను శాస్త్రీయ స్థాయికి తీసుకెళ్లాలని ప్రముఖ సాహితీవేత్త "వీక్షణం" పత్రిక సంపాదకులు నెల్లుట్ల వేణుగోపాల్ అన్నారు. సమాజాన్ని పరావర్తనం చెందించేదే సాహిత్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో "సాహిత్య విమర్శ – పాఠశాల" రెండు రోజులపాటు ఘనంగా సాగింది. ఆర్డీటి ఎకాలజీ సెంటర్లో ఆదివారం జరిగిన తరగతులకు, సభలకు, అరసం జిల్లా అధ్యక్షులు భీమిరెడ్డి ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. "సాహిత్య విమర్శ – విభిన్న ధోరణులు", "మార్క్సిస్ట్ సాహిత్య విమర్శ" అనే అంశాలపై ఎన్. వేణుగోపాల్ సుదీర్ఘంగా ఉపన్యసించారు. "సాహిత్య విమర్శ వికాసం" అనే అంశంపై అరసం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ప్రముఖ కవి, విమర్శకులు తూముచర్ల రాజారామ్"విమర్శకునిఅనుభవాలు"చక్కగా వివరించారు. వేణుగోపాల్ మాట్లాడుతూ, సాహిత్య విమర్శకులు విస్తృత అధ్యయనం, నిరంతర సాధన కొనసాగించాలన్నారు. ప్రపంచీకరణ తర్వాత, అసహన రాజ్యం మొదలయ్యాక ప్రజాస్వామిక చర్చకు అవకాశం లేకుండా పోయిందన్నారు.సృజనకారుల్లోకూడా కీర్తికాంక్ష పెరిగి, విమర్శను,సవరణనుఅంగీకరించలేనిఒక స్థితి నెలకొందన్నారు. విమర్శకులకు సాహిత్య చరిత్ర మీద స్థూలమైన అవగాహనఉండాలని,సృజనకారులకన్నా ఎక్కువ అధ్యయనం చేయాలని సూచించారు. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక అవగాహనను పెంచుకోవాల న్నారు. భిన్నరంగాల పట్ల విహంగ వీక్షణం చేసి మేధావిగా ఉండాలన్నారు. ఉపపత్తులతో గుణ, దోష విచారణ చేసినప్పుడే శాస్త్ర ప్రతిపత్తి సంతరించుకుంటుందన్నారు. ఆధునిక సాహిత్య విమర్శలో వైజ్ఞానిక వాదం, ఆస్తిత్వ, వాచక కేంద్ర, రూపవాద – ప్రక్రియవాద, ఆధునికానంతర, పర్యావరణ వాద, సత్యానంతర, సామాజిక శాస్త్ర సాహిత్య విమర్శ, ఉపాంత వర్గాల వాద విభిన్న ధోరణులున్నాయన్నారు. విశ్వవిద్యాలయాల్లో పరిశోధనా సిద్ధాంత పత్రం, సదస్సు పత్రాలు ప్రామాణికంగా వుండాలని సూచించారు. సాహిత్య విమర్శకులు మరింత విరివిగా రావాలని, తర్క వితర్కాలు, వాద వివాదాల ద్వారా కూడా సాహిత్య విమర్శ అభివృద్ధి చెందిందన్నారు. తెలుగులో 8 దశాబ్దాల చరిత్ర గల మార్క్సిస్టు సాహిత్య విమర్శ మీద మరింతగా పరిశోధించాల్సి ఉందన్నారు. కేంద్ర సాహిత్యఅకాడమీ అవార్డుగ్రహీత,ఏపీఅభ్యుదయ రచయితలసంఘం అధ్యక్షులు, సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మానవ సంబంధాల చిత్రణే సాహిత్యమన్నారు. ఈ కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శులు శరత్ చంద్ర జ్యోతిశ్రీ, ఏఎంఆర్ ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా. తన్నీరు నాగేంద్ర, ప్రముఖ సాహితీవేత్తలుడాక్టర్ శాంతినారాయణ, గుత్తా హరి సర్వోత్తమ నాయుడు, మానవ హక్కుల వేదిక నాయకులు ఎసఎం బాషా, ఏ చంద్ర శేఖర్, ఎస్వీ యూని వర్సిటీ తెలుగువిభాగ అతిథిఅధ్యాపకులుడాక్టర్ఎం. ఆదిశేషయ్య, కవులు అశేరా, మధురశ్రీ, డాక్టర్ జూటూరి షరీఫ్, డాక్టర్ అనితమ్మ,ద్రాక్షాయణి,హేమలత,స్వర్ణలత, పుల్లా రామాంజనేయులు, గంగిరెడ్డి విశ్వనాథరెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు



**అనంతపురం, ఆగస్టు 9 మనంన్యూస్** : సినీ నటుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు 51వ జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద ఘనంగా నిర్వహించారు. కృష్ణ సేన నాయకులు కేఆర్ కుళ్లాయప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ రాగే పరశురామ్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణ, మహేష్ అభిమానులు వారి నటులను ఆదర్శంగా తీసుకుని పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని.. మున్ముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. మహేష్ బాబు గుండె జబ్బుల బారిన పడిన అనేక పేద కుటుంబాలకు ఉచితంగా ఆపరేషన్లు చేయించి వారి కుటుంబాల్లో వెలుగు నింపారని, వారిని ఆదర్శంగా తీసుకుని కృష్ణ, మహేష్ అభిమానులు సమాజ సేవా కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని మాజీ మేయర్ రాగే పరశురాం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కృష్ణ, మహేష్ సేన నాయకులు రవిరాజ్, నారాయణ రెడ్డి, రఫీ, శేఖర్, హరి, వెంకటేష్, రఘు, ప్రభుదాస్, అరవింద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఆలూరు సాంబశివరెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు



**సింగనమల ఆగస్టు 9 మనంన్యూస్** : సింగనమల మండలం సింగనమల వైఎస్ఆర్సిపి నాయకులుఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివరెడ్డి విదేశీ పర్యటనముగించుకుని వచ్చిన సందర్భంగా సింగనమల మండలానికి చెందిన మండల వైసీపీ నాయకులు కొప్పెర్ల నాగవర్ద న రెడ్డి లగి శెట్టి రాజు బోయ బాలకృష్ణ జక్కల భాస్కర్ యాదవ్ మర్యాదపూర్వం కలవడం జరిగింది అలాగే సాంబశివరెడ్డి మండలంలో పలు సమస్యల మీద చర్చించడం జరిగింది

## దాసరపల్లిలో ఇంటింటి కార్యక్రమం

**గుడిబండ ఆగస్టు 9 మనంన్యూస్** : గుడిబండ మండలం దాసరి పల్లి గ్రామంలో స్థానిక నాయకులు బెంగళూరు చిత్తప్ప,నాగభూషణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితిసభ్యులు శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు దాసరిపల్లి గ్రామంలో స్థానిక నాయకులు ప్రతిఇంటింటికి వెళ్లిప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ వారి సమస్యలనుఅడిగి తెలుసుకుంటూ అదేవిధంగా ప్రభుత్వంఅమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందని అర్హుల వివరాలను సేకరించారు.ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకుహామీ ఇచ్చారు. ఇప్పటికే దాసరపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లి బోర్‌బావులను తవ్వితాగనీటి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణ్, పాండురంగప్ప, జయన్న, కె శివన్న ,నారాయణప్ప,రంగప్ప,ఫీల్డ్అసిస్టెంట్‌శివన్న,డిచితప్ప,వేమరాజు, గోవిందప్ప, బాలన్న, కెంచప్ప, నాగప్ప, చంద్రప్ప, గంగప్ప ,కరికెర మంజు పాల్గొన్నారు.



# విత్తన బంతులతో పచ్చదనానికి బాటలు



- భూతాపాన్ని తగ్గించేందుకే మొక్కల పెంపకం
- చిన్నారుల్లో పర్యావరణ స్పృహ అభినందనీయం
- నగరవనంలో 15 వేల విత్తన బంతుల చల్లింపు
- 'గ్రామ వికాస్'తో ప్రకృతి పరిరక్షణ
- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత... ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, ఆగస్టు 9 మనంన్యూస్ :** ప్రకృతిని పరిరక్షించుకుంటేనే భావితరాలకు బంగారు భవిష్యత్తును అందించగలమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. పర్యావరణ పరిరక్షణతో భూతాపాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని నగరవనంలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రామ వికాస్'కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి సోమా నీలకంఠ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సుమారు 15 వేల విత్తన బంతులను నగరవనంలోని వివిధ ప్రాంతాల్లో చల్లారు. వేప, అల్లనేరేడు, ఇతర పండ్ల జాతులతోపాటు అటవీ జాతుల విత్తనాలను విత్తన బంతుల ద్వారా నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.అడవుల తగ్గుదల, పచ్చదనం క్షీణత, వాతావరణ కాలుష్యం భూతాపం పెరగడానికి ప్రధాన కారణాలని తెలిపారు. అవసరాలకు మించి ప్రకృతి వనరులను దోచుకోవడం వల్ల భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.'గ్రామ వికాస్' ద్వారా మొక్కల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, కుటుంబ విలువలు, తల్లిదండ్రుల పట్ల గౌరవం వంటి అంశాలపైకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నారుల చొరవను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.



## చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

– రాష్ట్ర కమిటీ సభ్యులు సాకె భాస్కర్




**అనంతపురం,ఆగస్టు 9, మనంన్యూస్:** చెకుముకి సైన్స్ సంబరాలు–2026 భాగంగా ఈనెల 27న జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు సాకే భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం సంగమేష్ నగర్ లోని జిల్లా కార్యాలయంలో జరిగిన జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే లక్ష్యంతో విద్యా సంస్థల కేంద్రంగా జెవివి పనిచేస్తుందన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహణ వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో 4లక్షలకు పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని, మన జిల్లాలో కూడా అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనిలా కృషిచేసి విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఉన్నత పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతి విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చని జిల్లాలోని 30 మండలాలలో చెకుముకి సంబరాలను నిర్వహించాలనె లక్ష్యంతో సభ్యులు కృషి చేయాలని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు తెలిపారు. నాలుగు స్థాయిలో సైన్స్ సంబరాలు నిర్వహణ ఉంటుందని ఇందులో పాఠశాల, మండల స్థాయి, జిల్లా స్థాయి, చివరగా రాష్ట్రస్థాయితో ఈ కార్యక్రమం ముగుస్తుందన్నారు. హైస్కూల్లో చదివే ప్రతి ఒక్క విద్యార్థి ఇందులో పాల్గొనేలా మనమంతా కృషి చేయాలని ఆయన సభ్యులను కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.గాంగే నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎస్.మహమ్మద్ జిలాన్, ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస రావు, జిల్లా నాయకులు నాగరత్నమ్మ, శశికళ, శివానంద, జగదీష్, తిప్పేస్వామి, తిరుపాల్, ప్రసాద్ రెడ్డి రామిరెడ్డి, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, రాజన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన



**అనంతపురం, ఆగస్టు 9 మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో కోవూరునగర్‌లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆదివారం స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థులకు చదువు, విలువలు, జీవిత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని చదువులో కొనసాగించాలన్నారు. చదువులో విజయం సాధించగలిగితే భవిష్యత్తులో జీవితంలోనూ విజయం సాధిస్తామని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. పెద్దల ఆశీస్సులు ఉంటే జీవితంలో కుటుంబ బాధ్యతలు, జీవన విధానాలు అలవాడుతాయ న్నారు. ప్రతి విద్యార్థి తన అనుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు పట్టు వదలని శ్రమతో కష్టపడాలన్నారు. కష్టపడి విజయం సాధించిన వారే ఎంతోమంది చరిత్రలో నిలిచిపోయారన్నారు. అలాంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గురువాయూరప్పుని ఉణ్ణియప్ప సేవ వెనుక దివ్యలీలాను వివరించారు. గురువాయూర్ ఆలయంలో ఒక పవిత్ర ఏకాదశి సందర్భంగా గురువాయూరప్పకు అత్యంత ప్రీతి పాత్రమైన ఉణ్ణియప్పం (అప్పం) నైవేద్యాన్ని సిద్ధం చేసే పనిలో ప్రధాన అర్చకులు నిమగ్నమై ఉన్నారని, వారికి సహాయంగా ఉన్న శిష్యుడు పూలు తీసుకురావడానికి బయటకు వెళ్లడంతో జరిగిన సంఘటనలు వివరించారు. సహాయం చేసే విలువతో పాటు డబ్బు విలువను, అలాగే ప్రకృతి విలువను కోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి తోటి వారికి సహాయంచేసేగుణం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద, చక్రపాణి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా యూత్ ఫోర్స్ జిల్లా కో కన్వీనర్‌గా కుటాల లక్ష్మణ నియామకం



**కదిరి రూరల్ ఆగస్టు 9 మనం న్యూస్:** కోట్లాది మంది అభిమానుల ఆరాధ్య దైవం పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి సేవా స్ఫూర్తిగా పలు సేవా కార్యక్రమాలను గుర్తించి ఆదివారం అనంతపురం నగరంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కో కన్వీనర్‌గా కుటాల లక్ష్మణ కదిరి నియోజక వర్గం కన్వీనర్‌గా దాసరి కార్తీక్ ను మెగా యూత్ ఫోర్స్ సంస్థ ప్రతినిధులు నియామక పత్రాలను అందించినట్లు వారు తెలిపారు.మెగా ఫ్యామిలీ కోసం మరింత శ్రమించివారి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రేమే లక్ష్యం సేవే మార్గం అన్నట్లుగా కృషి చెయ్యాలని ఉమ్మడి అనంతపురం జిల్లా మెగా యూత్ ఫోర్స్ ప్రతినిధులుఆకాంక్షించారు.తమపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన కొణిదెల సుస్మిత , జాతీయ కన్వీనర్ ఏడిద బాబీ జిల్లా కన్వీనర్ ఇమామ్ హుస్సేన్ , రాయలసీమ కన్వీనర్ చక్రి , జిల్లా జాయింట్ కన్వీనర్ బోయగడ్డ బ్రహ్మయ్య రాష్ట్ర , జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో మెగాఫ్యామిలీ పేరుతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని లక్ష్మణ , కార్తీక్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్వచ్ ఆంధ్ర డైరెక్టర్ అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవి కుమార్ ,సీనియర్ అభిమానులు అంగడి చలపతి , కాయగూరల లక్ష్మీ ప్రసాద్ , చంద్రమౌళిజిల్లా ,నియోజక వర్గ కమిటీ కన్వీనర్లకు తమ అనుభవాలను తెలుపుతూ నియామక పత్రాలను అందించినట్లు ఆయన తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 09 మనం న్యూస్ :** ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా స్థానిక గిరిజన భవన్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్పతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం వల్ల ప్రాణదానం కలుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడి నుండి 50 కేజీల బరువు ఉండి12 శాతం హేమో గోబిన్ కలిగిన ఎవరైనా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని తెలిపారు. రక్తదానం పట్ల ఎలాంటి అపోహాలు పెట్టుకో వద్దని సూచించారు. రక్తదానం చేసే వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సుమారు రూ.3 లక్షల వరకు ప్రమాద ఇన్సూరెన్స్ సదుపాయం కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. రక్తం అవసరం ఉన్నవారికి ఇలాంటి శిబిరాల ద్వారా రక్తం ను సేకరించి ఆస్పత్రులలో అవసరం ఉన్నవారికి ఇతర వైద్య చికిత్సలు పొందుతున్న వారికి ఎంతో ఉపయోగప డుతుందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు సేవా తత్పరతను పెంపొందించుకొని మానవతా దృకృథంతో రక్తదానం చేయడానికి రక్తదాతలు ముందుకు రావాలని, రక్తదానం చేసి రక్తదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం శిబిరంలో రక్తదానం చేసిన రక్త దాతలకు జిల్లా కలెక్టర్, ఎస్టీ కమిషన్ సభ్యులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ కోఆర్డినేటర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు భరత్, పి ఆర్ ఓ జీవన్ కుమార్ , వివిధ గిరిజన సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటింటికి తెలుగుదేశం సంక్షేమ పథకాలు ప్రచారం

– సింగల్ విండో అధ్యక్షుడు గణేష్



**అమరాపురం, ఆగస్టు 9,మనంన్యూస్:** అమరాపురం మండలం వలస పంచాయతీ పరిధిలోని విరుపసముద్రం గ్రామంలో ఆదివారం డోర్–టు–డోర్ (ఇంటింటికి)టిడిపి ప్రచార కార్యక్రమంను ఘనంగా నిర్వహిశీచినట్లు అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్.గణేష్ తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీఎమ్మెల్సీతిప్పేస్వామి వారిసూచనలు మేరకు డోర్ టూ డోర్ కార్యక్రమం చేపట్టడం జరిగిందాన్నారు. ఇందులో భాగంగానే గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి కూటమి ప్రభుత్వసంక్షేమపథకాలనుప్రజలకు వివరిస్తూ,వారి సమస్యలను అడిగితెలుసుకుంటూ మై టిడిపి యాప్‌లోనమోదు చేసివాటి పరిష్కారానికి చర్యలు చేపట్ట నున్నట్లు ప్రజలకు భరోసా ఇవ్వడం జరి గిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# 84వ బూత్‌లో ఇంటింటికీ కూటమి ప్రభుత్వ సంక్షేమ ప్రచారం

**సింగనమల ఆగస్టు 9 మనంన్యూస్ :** శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు,మండలకన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు పిలుపుతో, క్లస్టర్–3 ఇన్‌చార్జి ముంతా నరేష్ ఆధ్వర్యంలో శింగనమల మండల కేంద్రంలోని 84వ బూత్ పరిధిలో "మన ఇంటికి – మన శ్రావణి" డోర్‌టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను అడిగితెలుసుకుని, ప్రభుత్వంఅమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా టీడీపీ నిరంతరంకృషిచేస్తోందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ, బోయ చిన్న అక్బర్, శంకర్ నారాయణ, మాసుల ప్రకాష్, డీలర్ శివ, సురేష్, యూనిట్ ఇన్‌చార్జి మునీంద్ర, బూత్ ఇన్‌చార్జి బాబా ఫక్రుద్దీన్, బోయ నరేష్, గొల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అసత్య ఆరోపణలు పట్టించుకోను...!

నేనేమిటో నల్లచెరువు ప్రజలకు తెలుసు: వైకాపా మండల కన్వీనర్ రవికుమార్‌రెడ్డి..!



**నల్లచెరువు, ఆగస్టు 09 మనం న్యూస్:** తనపై చేస్తున్న వ్యక్తిగత విమర్శలు, అవినీతి ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని వైకాపా మండల కన్వీనర్ రవికుమార్‌రెడ్డి అన్నారు. ఆరోపణలు చేస్తున్న వారు ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ఆదివారం నల్ల చెరువు లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చానని తెలిపారు. పంచాయతీలో దాదాపు రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. తన పదవీకాలంలో అవినీతి జరిగిందని ఆధారాలతో నిరూపిస్తే ఎలాంటి పరిణామాలకైనా సిద్ధమని అన్నారు. నల్లచెరువు పంచాయతీలోని ఏ గ్రామానికి వెళ్లి అడిగినా తన పనితీరు గురించి ప్రజలు చెబుతారని పేర్కొన్నారు. తన సొంత ఆస్తులు విక్రయించి ప్రజల కోసం అభివృద్ధి పనులు చేపట్టిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. రైతుల పొలాలను ట్రాక్టర్లతో దున్నించడం, గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడం వంటి కార్యక్రమాలు సొంత ఖర్చులతో చేపట్టినట్లు వివరించారు. మండలంలోని వివిధ కాలనీలు, వీధుల్లో బోర్లు, రహదారులు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. మదర్సాసమీపంలోనిబోరులో నీరు అందుబాటులో లేకపోవడంతో అక్కడి పైపులను ఇతర బోర్లకు వినియోగించామని, ఖాళీగా ఉన్న బోరు మోటారును రివర్స్ కాలనీ వాసుల సమక్షంలో అక్కడికి తరలించి ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాజకీయ పదవులు ప్రజల విశ్వాసంతో రావాలే తప్ప.. ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలతో కాదని రవికుమార్‌రెడ్డి అన్నారు. అవగాహన లేని వారితో తనపై విమర్శలు చేయిం చడం సరికాదని పేర్కొన్నారు. తనపై చేసిన ఆరో పణల్లో ఏదైనా నిజముంటే ఆధారాలతో నిరూపిం చాలని సవాల్ చేశారు. వ్యక్తిగత విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో వైకాపా నాయకులు ఆనందరెడ్డి,వెంకట్‌రెడ్డి,హైటెక్ రమణ, మహమ్మద్ రఫీ, బోనాల ఖాదర్‌వలి, నజీర్, ఎర్రగుడి ప్రభాకర్, సుకూర్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విమర్శలు విధానాలపైనే ఉండాలి..!

వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించం: యువ నాయకుడు తాటిచెర్ల బావాజీ



**నల్లచెరువు, ఆగస్టు 9 మనం న్యూస్:** రాజకీయ విమర్శలు పార్టీ విధానాలు, ప్రజా సమస్యలకే పరిమితం కావాలని, వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని యువ నాయకుడు తాటిచెర్ల బావాజీ అన్నారు. తన తండ్రిపై మండల వైకాపా కన్వీనర్ రవికుమార్‌రెడ్డి చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక గీతా మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, అయితే అవి హుందాగా ఉండాలని బావాజీ సూచించారు. తన తండ్రి కింద స్థాయి నుంచి కష్టపడి ఎదిగారని, ఆయన వ్యక్తిత్వం, కష్టపడి సాధించిన ప్రస్థానం గురించి పంచాయతీ ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కోవాలంటే విధానాలు, ప్రజా సమస్యలపై మాట్లాడాలని, కుటుంబ సభ్యులపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. గత పాలనపై సమాధానం చెప్పాలి..?రవికుమార్‌రెడ్డి గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో జరిగిన పలు వ్యవహారాలపై ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ, అప్పట్లో తీసుకున్న నిర్ణయాలు, జరిగినట్లు పేర్కొంటున్న లోపాలపై పలు ప్రశ్నలు ఉన్నాయని అన్నారు. గత పాలనకు సంబంధించిన అంశాలపై సమాధానం చెప్పకుండా ఇతరులపై వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమ కుటుంబం కష్టపడి వ్యాపారం చేస్తూ నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తోందని తెలిపారు. తమ వ్యాపారాల ద్వారా సుమారు 40 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కష్టపడి వ్యాపారం చేస్తూ పలువురికి ఉపాధి కల్పించడాన్ని సైతం రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదన్నారు. పదవులు తమకు కొత్త కాదు..!పదవులు తమకు కొత్తేమీ కాదని, ప్రజల అభిమానం, పార్టీ నాయకత్వం ఆశీస్సులతోనే ఏదైనా పదవి వస్తుందని బావాజీ అన్నారు. తాము పదవుల కోసం తాపత్రయపడటం లేదని స్పష్టం చేశారు. ప్రజలతో ఉంటూ వారి సమస్యలపై పని చేయడానికే ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. రాజకీయాల్లో విమర్శలు పార్టీ పరంగా, హుందాగా ఉండాలని, వ్యక్తిగత విమర్శలకు దిగకుండా విలువలు, సంస్కారంతో రాజకీయాలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్ బాబు, సీనియర్ నాయకులు బార్‌బషీర్ అహ్మద్, అశ్వర్థ నాయుడు, అంజనప్ప, జక్క లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, సతీష్ కుమార్ చౌదరి,శుభహాన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా ఆదినారాయణ రావు

ఏకగ్రీవ ఎన్నిక పట్ల బ్రాహ్మణ సంఘం సభ్యులు హర్షం



**హిందూపురం ఆగస్టు 09, (మనంన్యూస్) :** హిందూపురం తాలూకా బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా కొట్నూరు జ్యోతి ఆదినారాయణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక శ్రీ గాయత్రి దేవాలయం ప్రాంగణంలో జరిగిన సమావేశానికి హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి ప్రాంతాలకు చెందిన బ్రాహ్మణులు వందలాదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతఅధ్యక్షులురంగారావు తన పదవికి రాజీనామ చేసినట్లు సభాముఖంగా తెలియ చేశారు. తమపదవీ కాలంలో బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి, బ్రాహ్మణుల సంక్షేమానికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి రంగారావు కృతజ్ఞతలు తెలిపారు. ఇతరులకుఅవకాశం కల్పించాలని పదవికి మనస్ఫూర్తిగా రాజీనామా చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుని ఎన్నికపై చర్చించగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మంచిదని కొందరు పెద్దలు సూచించారు. దీంతో సంఘం తాలూకా నూతన అధ్యక్షులుగా పట్టు పరిశ్రమ శాఖ విశ్రాంత అధికారి కొట్నూరు జ్యోతి ఆదినారాయణ రావు పేరును ఆయా మండలాలు, పట్టణంకు చెందిన పలువురు ప్రతిపాదించగా మరికొందరు బలపరిచారు. దీంతో అందరి ఆమోదాన్ని తీసుకొని హిందూపురం తాలూకా బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా జె. ఆదినారాయణరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు నిర్వాహకులు ప్రకటించారు. అనంతరం ఆదినారాయణ రావును పెద్ద ఎత్తున సన్మానంచేశారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల అయన సంతోషం వ్యక్తం చేస్తూ సంఘం అభివృద్ధికి, బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో అంకితభావంతో పని చేస్తానని హర్షధ్వానుల నడుమ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎల్వి విజయకుమార్, కల్లూరు ఆదినారాయణరావు, మాజీ మున్సిపల్ వైస్ చేర్మన్ పాండు రంగారవు, మంజునాథ్, కొటిపి నాగరాజు రావు,నాగేశ్వరావు, మురళి దేశాయ్, మారుతిరావు, బికే ప్రభాకర్ తదితరుల నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

– రక్తనిది కేంద్రం హెల్పర్ చెన్నమ్మ పదవి విరమణ సన్మాన సభలో వక్తలు



**మడకశిర,ఆగస్టు 09,మనంన్యూస్:** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమేనని వక్తలు తెలిపారు.హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ అస్పత్రిలోని రక్త నిధి కేంద్రంలో హెల్పర్‌గా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మడకశిర మండలం ఎల్లోటి గ్రామానికి చెందిన చెన్నమ్మ పదవీ విరమణ సన్మాన సభ ను ఘనంగా నిర్వహించారు. మడకశిర మండలం ఎల్లోటి గ్రామంలో ఆదివారం మడకశిర ప్రభుత్వ అస్పత్రి రక్తనిది కేంద్రం ఆధ్వర్యలో చెన్నమ్మకు ఘన సన్మాన కార్యక్తమం నిర్వహించారు. ప్రభుత్వ సంస్థలో 20 సంవత్సరాల కష్టం చేసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి, గౌరవం లేకుండా పదవీ విరమణ పొందడం విశేషం.ఈ సందర్భంగా పలువురు అధికారులు, సహోద్యోగులు చెన్నమ్మ అందించిన సేవలను కొనియాడుతూ ఆమెకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మడకశిర రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రక్తనిధి కేంద్రం అభివృద్ధికి చెన్నమ్మ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. రెండు దశాబ్దాల పాటు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ రక్తదాతలు, రోగులకు అవసరమైన సేవలందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. ఏపీకాస్ రక్తనిధి, రక్తనిల్వ కేంద్రాల ఉద్యోగుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మొమ్మెల రాజు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో సంవత్సరాల తరబడి సేవలందిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. 20 సంవత్సరాల పాటు ప్రభుత్వ ఆరోగ్య సేవల్లో పనిచేసిన ఉద్యోగులు పదవీ విరమణ సమయంలో ఎలాంటి పెన్షన్, గ్రాట్యుటీ, పదవీ విరమణ ప్రయోజనాలు లేకుండా ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి రావడం ఎంతో బాధాకరమన్నారు. ఇటువంటి ఉద్యోగులకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలు, పదవీ విరమణ భృతి కల్పించాలని అయన డిమాండ్ చేశారు. మడకశిర ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణతో పనిచేసిన చెన్నమ్మ యువ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని ఆమె సేవలను కొనియాడారు.సమాజానికిఉప యోగపడే విధంగా ఆమె అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఫైర్ ఆఫీసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాకుండా సమాజ సేవకు ఒక వేదిక అని చెన్నమ్మ తన సేవల ద్వారా నిరూపిం చారని కొనియాడారు. ఆమె భవిష్యత్ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని అయన ఆకాంక్షించారు.పదవీ విరమణ పొందినచెన్నమ్మమాట్లాడుతూ,తనకు సహకరించిన అధికారులు, సహోద్యోగులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. 20 సంవత్సరాల సేవా కాలంలో ఎన్నో అనుభవాలు, అనుబంధాలు తనకు లభించాయని, అవి జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర రక్తనిధి సిబ్బంది చిట్టిబాబు ,వినోదిని, ఏపీకాస్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొని చెన్నమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆమె ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.



## ఘనంగా మహేష్ బాబు 51వ జన్మదిన వేడుకలు



**అనంతపురం, ఆగస్టు 09, మనంన్యూస్ :** సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నగరంలో 4వ రోడ్డు శాంతినగర్ బోర్డు వద్ద గల ప్రభుత్వ అంధుల శరణాలయం నందు సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్టీల్ వాటర్ గ్లాస్లు బకెట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే అరవింద నగర్ లోని మహిళా వృద్ధాశ్రమ నందు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. కృష్ణసేననాయకులు నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో మహిళ వృద్ధాశ్రమ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ మహేష్ సేన నాయకులు రవిరాజ్ హాజరైన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కృష్ణ మహేష్‌లను స్ఫూర్తిగా తీసుకొని కృష్ణమహేష్ సేన నాయకులు ఇలాంటి అనేకసామాజిక కార్యక్రమాలుచేపట్టాలన్నారు.ఈకార్యక్రమంలో కృష్ణ మహేష్ సేన నాయకులు అరవింద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కసునూరు శ్రీనివాసులు, మురికినాటినారాయణరెడ్డి,వెంకటేష్, ఆలంజువెలరీస్ షెక్షా,జూటూరు శ్రీనివాసులు,నాగరాజు,బబ్బులు, హేమంత్, రాము, హరి, రాజా, శివపాల్గొన్నారు

## పచ్చదనం పర్యావరణ కోసం సీడ్ బాల్స్



**గుడిబండ ఆగస్టు 9 మనంన్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదన పర్యావరణ కోసం సీడ్‌బాల్స్ కార్యక్రమాన్ని అటవీ శాఖ అధికారులు చేపట్టడం జరిగింది. ఆదివారం జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి ఆదేశాల మేరకు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో గుడిబండ మండలం మందలపల్లి బీట్‌లోని వచ్చేహెట్టే బెట్ట రిజర్వ్ ఫారెస్ట్‌లో సీడ్ బాల్స్ విత్తనాలను చల్లడం జరిగింది. ప్రస్తుతం మూడురోజుల నుండివర్షాలు పడుతుండడంతో రిజర్వ్ ఫారెస్ట్‌లో చెట్లులేని ఖాళీస్థలాల్లో పచ్చదనం పెం చడం కోసం18,000 సీట్‌బాల్స్ విత్తనబంతులను చల్లడంజరిగింది. ఈ కార్యక్రమంలో వన సంరక్షణ సమితి ప్రెసిడెంట్ రామానాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ,మహదేవప్ప వైల్డ్‌లైఫ్‌వాచర్స్‌భీమప్ప, షౌకత్‌ఆలి పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని శ్రీ కాటి కోటేశ్వర స్వామికి పాదయాత్ర

మాల్యవంతం గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర

**బత్తలపల్లి, ఆగస్టు 8 మనం న్యూస్ :** మండల పరిధిలోని మాల్యవంతం గ్రామ ప్రజలు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటూ భక్తిశ్రద్ధలతో శ్రీ కాటి కోటేశ్వర స్వామి సన్నిధికి పాదయాత్ర నిర్వహించారు.శనివారం ఉదయం మాల్యవంతం గ్రామం నుంచి పాదయాత్ర ప్రారంభమై సాయంత్రానికి తాడిమర్రి మండలం చిల్ల కొండాయపల్లి మీదుగా చిల్లవారిపల్లి గ్రామంలోని శ్రీ కాటి కోటేశ్వర స్వామి సన్నిధికి చేరుకున్నారు. అక్కడ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులు, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆదివారం ఉదయం స్వామివారి సన్నిధి నుంచి తిరుగు పాదయాత్రను ప్రారంభించారు. మార్గమధ్యంలోని గ్రామాల వద్ద భక్తులు భజనలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో పాదయాత్ర కొనసాగించారు. తిరుగు పాదయాత్ర ఆదివారం సాయంత్రానికి బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామానికి



చేరుకుంది.ఈ సందర్భంగా మాల్యవంతం గ్రామ ప్రజలు మాట్లాడుతూ శ్రీకాటి కోటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని, గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నామని తెలిపారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పాదయాత్రలో మాల్యావంతం గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండేళ్ల ప్రజా సంక్షేమ పాలనే లక్ష్యం

పూలకుంటలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం

**హిందూపురం ఆగస్టు 9 (మనంన్యూస్) :** ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం రూరల్ మండల పరిధిలోని పూలకుంట గ్రామంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించిప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు హిందూపురం నియోజకవర్గంలో



ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఇంటింటికీ వెళ్లిన నాయకులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అవగాహన కల్పిం చారు. గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు,గ్రామస్థులు కూటమి ప్రభుత్వ పాలనపై తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ నాయకు లకు స్వాగతం పలికారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రతి అర్హుడికీ చేరేలా చూడటమే 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ఉద్దేశమని



నాయకులు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులుశ్రీనివాసరావు,బాలాజీ, మండల అధ్యక్షుడు హెచ్.ఎన్.రాము,మార్కెట్‌యార్డుచైర్మన్ అశ్వత్థరెడ్డి, పూలకుంట మాజీ సర్పంచ్ మంజునాథ్, రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, ఐటీడీపీ జిల్లాఅధ్యక్షుడురామాంజనేయులు,అరుణా చలరెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి,హనుమంతరాయుడు, శ్రీరామప్ప, చక్కెరప్ప, ప్రదీప్, టీజీ నాగరాజు, రామకృష్ణ, పాపన్న, శ్రీనివాసులు, నరసింహప్ప, గంగాధర్, బూత్‌ఇన్‌చార్జిలు సురేష్, రంజిత్‌కుమార్ తదితరులతో పాటు పూలకుంట గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ

– 30వ వార్డులో విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం

– పరిటాల శ్రీరామ్ చొరవతో చర్యలు

**ధర్మవరం, ఆగస్టు 9,మనంన్యూస్ :** 30వ వార్డు పరిధిలోని రాములుగుడి సమీపంలో నెలకొన్న విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభించింది. గత నెల 28న ఈ ప్రాంతంలో పర్యటించిన టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ను వార్డు ప్రజలు కలిసి సమస్యలను వివరించారు. విద్యుత్ స్తంభాలు దెబ్బతినడంతో పాటు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన



పరిటాల శ్రీరామ్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఆయన ఆదేశాలతో పట్టణ టీడీపీ అధ్యక్షుడు పరిసే సుధాకర్ ఆధ్వర్యంలో వార్డు నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించడంతోపాటు విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న వైర్లను సరిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.సమస్య పరిష్కారం కావడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను గుర్తించి, అధికారుల సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని టీడీపీ నాయకులు తెలిపారు.

# ఆరోగ్యమే...అసలైన సంపద...!

■ మారిన జీవనశైలి...పెరిగిన అనారోగ్యాలు ■ వ్యాయామమే ఆరోగ్యవంతమైన జీవితానికి అసలైన మార్గం ■ శారీరక శ్రమ, సమతుల్య ఆహారం, చిరుధాన్యాల వినియోగం ■ నేటి జీవనశైలి వ్యాధులకు దారితీస్తోందని నిపుణుల హెచ్చరిక

**ధర్మవరం ఆగస్టు 9 మనం న్యూస్ :** ఒకప్పుడు గ్రామీణ జీవితం అంటే ఆరోగ్యానికి చిరునామా. ఉదయం సూర్యోదయానికి ముందే నిద్రలేచి పొలాలకు వెళ్లడం, పశువుల సంరక్షణ, ఇంటి పనులు, నడక... ఇలా ప్రతి పని శారీరక శ్రమతో ముడిపడి ఉండేది. వంట కూడా కట్టెల పొయ్యిపైనే చేసేవారు. జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, సాములు, అరికెలు వంటి చిరుధాన్యాలు ప్రతి ఇంటి భోజనంలో తప్పనిసరిగా ఉండేవి. దీంతో పెద్దలు 70, 80 ఏళ్లు దాటినా ఆరోగ్యంగా జీవిస్తూ తమ పనులను తామే చేసుకునేవారు. కంటి చూపు మందగించడం, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు చాలా అరుదుగా కనిపించేవి.







**సాంకేతికతతో మారిన జీవితం....** ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సాంకేతిక విప్లవంతో ప్రతి ఇంట్లో ఎలక్ట్రికల్ పరికరాల వినియోగం పెరిగింది. మిక్సీ, గ్రైండర్, రైస్ కుక్కర్, ఇండక్షన్ స్టవ్, వాషింగ్ మెషీన్, వాటర్ పంపు, వాక్యూమ్ క్లీనర్... ఇలా ప్రతి పనికీ యంత్రాలే ఆధారం అయ్యాయి. ఒకప్పుడు గంటల పాటు చేసే పనులు ఇప్పుడు కొన్ని నిమిషాల్లో పూర్తవుతున్నాయి. సౌకర్యాలు పెరిగినా, శారీరక శ్రమ మాత్రం గణనీయంగా తగ్గిపోయింది. ఉద్యోగాలు కూడా ఎక్కువగా కంప్యూటర్ల ముందు కూర్చునే విధంగా మారడంతో శరీరానికి అవసరమైన కదలిక తగ్గిపోయింది.

**చిరుధాన్యాల స్థానంలో ఫాస్ట్ ఫుడ్...** ఒకప్పుడు ఇంట్లోనే తయారైన పోషకాహారం తీసుకునే వారు. నేడు మాత్రం ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్, బేకరీ పదార్థాలు, శీతల పానీయాలు, అధిక నూనె, ఉప్పు, చక్కెర కలిగిన ఆహారం ఎక్కువైంది. దీనివల్ల ఊబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు.

**చిన్న వయసులోనే వ్యాధుల బారిన యువత...** గతంలో 60 ఏళ్లు దాటిన తర్వాత కనిపించే వ్యాధులు నేడు 25 నుంచి 40 ఏళ్ల వయసు వారిలోనే కనిపిస్తున్నాయి. ఉద్యోగ ఒత్తిడి, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారం కారణంగా యువత కూడా మందులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రతి నెల వైద్య పరీక్షలు, మందుల ఖర్చు కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతోంది.

నిపుణులుఏమంటున్నారు..?ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజుకు కనీసం 30-45 నిమిషాలు నడవడం లేదా వ్యాయామం చేయడం, వారానికి ఐదు రోజులైనా శారీరక శ్రమ ఉండేలా చూసుకోవడం, చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పప్పుధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చు. యంత్రాలను పూర్తిగా వదిలేయాల్సిన అవసరంలేదని,అయితే వాటిపైపూర్తిగా ఆధారపడకుండా జీవనశైలిలో సమతుల్యత పాటించాలని సూచిస్తున్నారు.

**స్థానికంగా కనిపిస్తున్న మార్పులు...** గ్రామాల్లోనూ యాంత్రీకరణ వేగంగా పెరగడంతో నడక తగ్గింది. చిన్న దూరాలకు కూడా ద్విచక్ర వాహనాల వినియోగం పెరిగింది. ఇంటి పనులు సైతం యంత్రాలతో పూర్తవుతుండటంతో మహిళల్లో కూడా శారీరక శ్రమ తగ్గిందని పలువురు పేర్కొంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లోజీవనశైలి వ్యాధులభారం మరింతపెరిగే అవకాశం ఉందని ఆరోగ్య రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఆరోగ్యమే అసలైన సంపద...**అభివృద్ధి, సాంకేతికత మన జీవితాన్ని సులభతరం చేశాయి. అయితే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మాత్రం మన చేతుల్లోనే ఉంది. రోజువారీ జీవితంలో కొంత శారీరక శ్రమ, సమతుల్య ఆహారం, చిరుధాన్యాల వినియోగం, తగిన నిద్ర, వ్యాయామం వంటి మంచి అలవాట్లు పాటిస్తే అనేక వ్యాధులను దూరం పెట్టవచ్చు.

**ప్రత్యేక ఆకర్షణ....**సౌకర్యాలు పెరిగినా... ఆరోగ్యం తగ్గకూడదు. చిరుధాన్యాలు మన సంప్రదాయం... ఆరోగ్యానికి అమూల్యమైన వరం. యంత్రాలు సమయాన్ని ఆదా చేస్తాయి..శారీరక శ్రమజీవితాన్ని కాపాడు తుంది. ఆనాటి మంచి అలవాట్లు... ఈనాటి తరానికి ఆరోగ్య కవచం.**తెలుసుకుందాం...ఆనాటి జీవితం..** కట్టెల పొయ్యిపై వంటలు,చిరుధాన్యాల వినియోగం, నిత్యం శారీరక శ్రమ, నడక ఎక్కువ, ప్రకృతిసిద్ధమైన ఆహారం

**ఈనాటి జీవితం...** ఎలక్ట్రికల్ పరికరాలపై ఆధారపడటం,ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ గంటల తరబడి కూర్చునే జీవనశైలి వ్యాయామం లోపం,చిన్న వయసు లోనే బీపీ, షుగర్ వంటి వ్యాధులు ధర్మవరం పట్టణములోని ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉన్నారు. అందులో ముగ్గురికి దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్నారు. వారి నెల సంపాదనలో సగం సొమ్ము అనారోగ్యానికి ఖర్చు చేయాల్సి వస్తుందని ఆ కుటుంబ సభ్యులు వాపోతున్నారు. పనులు నిమిత్తం ఇంటిలో వంటలు చేయకుండా బయట చేసిన ఫాస్ట్ ఫుడ్ ఆరగించడంతో పాటు శారీరక శ్రమ లేకపోవడం వల్ల అనారోగ్యానికి గురైనట్లు ఆ కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల సంపాదించిన సొమ్ము అంతా అనారోగ్యానికి ఖర్చు చేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్యమే నిజమైన సంపదని... జబ్బులు వచ్చినా అనంతరం తెలుసుకున్నామని బాధ్యత కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. ఒంటికి జబ్బులు అంటకముందే జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యమే మహాబలం.

# ఉనికి కోసం ఉషమ్మ ఆరాటం.. మాటలతో రాజకీయ హడావుడి..!

- ఉషమ్మ ఆరోపణలపై టీడీపీ భగ్గు.. 'ఆధారాలుంటే బయటపెట్టు..!
- సవితమ్మపై ఆరోపణలు చేసే ముందు మీ గతాన్ని ఓసారి చూసుకోండి..? రెండేళ్ల అభివృద్ధితో సవితమ్మ ముందుకు.. ఐదేళ్లలో మీరు ఏం చేశారు..?
- డీఎస్సీ పేరుతో రాజకీయ రాద్ధాంతం.. ఆధారాలుంటే బయటపెట్టండి
- ఉషశ్రీ చరణ్ వ్యాఖ్యలపై గోరంట్ల టీడీపీ నేతల ఫైర్



**గోరంట్ల, ఆగస్టు 9 మనం న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఉనికి కోల్పోతున్న నేపథ్యంలో ప్రజల్లో మళ్లీ గుర్తింపు తెచ్చుకునేందుకే మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ రాజకీయ డ్రామాకు తెరలేపుతున్నారని గోరంట్ల మండల టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీ అంశాన్ని అడ్డుపెట్టుకుని మంత్రి సవితపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని, ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రజల ముందు పెట్టాలని సవాల్ చేశారు.గోరంట్లలో ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డీఎస్సీ నిరసన కార్యక్రమంలో మంత్రి సవితపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక టీడీపీ కార్యాలయంలో టిడిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, నాగేనాయక్, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ సవితమ్మపై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు చూపించండని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పై ఘాటుగా విమర్శించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ మంత్రి సవితపై అవినీతి ఆరోపణలు చేస్తున్న ఉషశ్రీ చరణ్‌కు వాటిని నిరూపించేఆధారాలుఉన్నాయా అని ప్రశ్నించారు.వ్యక్తిగత విమర్శలు చేయడం సులభం.. కానీ ఆరోపణలకు ఆధారాలు చూపించడం ముఖ్యం. ఆధారాలుంటే ప్రజల ముందుంచాలి. లేనిపక్షంలో రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలుచేయడంమానుకోవాలి అని అన్నారు. రెండేళ్లలో జరిగిన అభివృద్ధి.. ఐదేళ్లలో మీరు చేశారా? మంత్రి సవిత పదవిలోకి వచ్చిన రెండేళ్లలో గోరంట్ల మండలంలో భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. వివిధ అభివృద్ధి పనులకు పెద్దఎత్తున నిధులు కేటాయించామని తెలిపారు.ఉషమ్మా.. మీరు మంత్రిగా ఉన్న ఐదేళ్లలో గోరంట్లకు ఇంత స్థాయిలో అభివృద్ధి తీసుకువచ్చారా? ప్రజల ముందు లెక్కలు చెప్పేందుకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు.అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, గోరంట్లలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు ఉషశ్రీ చరణ్ రావాలని టీడీపీ నేతలు సవాల్ చేశారు.డీఎస్సీ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలనే పేరుతో రాజకీయ ర్యాలీలు నిర్వహిస్తూ అసలు అంశాన్ని పక్కదారి పట్టిస్తున్నారని టీడీపీ నాయకులు విమర్శించారు.డీఎస్సీ నియామకాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేయాలని, విచారణకు సహకరించాలని అన్నారు. నిరుద్యోగుల సమస్యను రాజకీయ వేదికగా మార్చుకోవడం సరికాదుఅనిపేర్కొన్నారు.టీడీపీమండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు.ఉషశ్రీ చరణ్ గత రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ ఆమెపై వ్యక్తిగత విమర్శలు చేశారు. "ఇతరులపై ఆరోపణలు చేసే ముందు మీ రాజకీయ గతాన్ని ప్రజలకు వివరించండి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు అని అన్నారు.కుటుంబం అంటేనే టీడీపీ.. మాపై ఆరోపణలకు అర్హత లేదు టీడీపీ సీనియర్ నాయకుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీతో అనుబంధం ఉందన్నారుతనపై ఉషశ్రీ చరణ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు .తనపై గతంలో వచ్చిన కొన్ని ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమని, వాటికి ఆధారాలు లేకపోవడంతో తిరిగి తన ఉద్యోగ బాధ్యతల్లో చేరినట్లు వివరించారు. "వాస్తవాలుతెలుసుకోకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం తగదు అని అన్నారు.టీడీపీ సీనియర్ నాయకుడు నాగేనాయక్ తీవ్రంగా స్పందిస్తూ తనపై ఉషశ్రీ చరణ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తనపై చేసిన ఆరోపణ లకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు.వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోండి. నేను మాట్లాడటం మొదలుపెడితే గతంలో జరిగిన విషయాలన్నీ ప్రజల ముందుకు వస్తాయి అంటూ ఘాటుగా హెచ్చరించారు. టీడీపీ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ గోరంట్ల మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులుజరుగుతున్నాయని పేర్కొన్నారు.అభివృద్ధి జరగలేదని ఆరోపిస్తే బహిరంగ చర్చకు రండి. ఏ గ్రామంలో ఏ పని జరిగింది, ఎంత నిధులు వచ్చాయి అనే విషయాలపైప్రజల సమక్షంలో చర్చిద్దాం అని ఉషశ్రీ చరణ్‌కు సవాల్ విసిరారు.రాజకీయంగా ప్రజల మద్దతు కోల్పోతున్న వైసీపీ నాయకులు నిరాధార ఆరోపణలతో ప్రజల్లో గందరగోళంసృష్టించేప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.మంత్రిసవితపై వ్యక్తిగతఆరోపణలుచేయడం మానుకునిఅభివృద్ధి, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని హితవు పలికారు.ఉషశ్రీ చరణ్ చేసిన వ్యాఖ్యలపై గోరంట్ల టీడీపీ శ్రేణులు తీవ్రస్థాయిలో స్పందించడంతో స్థానికంగా రాజకీయ వాతావరణం వేడెక్కింది

# రౌండ్‌టేబుల్ సమావేశానికి భారీగా తరలివస్తున్న వాల్మీకులు



**కళ్యాణదుర్గం టౌన్ ఆగస్టు 9 మనంన్యూస్ :** కళ్యాణదుర్గంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్న వాల్మీకి ఉద్యోగ సంఘం సభ్యులు వాల్మీకి బోయలను ఎస్టీ జాబితా లో చేర్చాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గంలో నిర్వహించనున్న రౌండ్‌టేబుల్ సమావేశానికి వాల్మీకి సమాజం నుంచి భారీ స్పందన లభిస్తోంది. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వందలాది మంది వాల్మీకులు సమావేశానికి తరలివస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను కళ్యాణదుర్గం వాల్మీకి ఉద్యోగ సంఘం సభ్యులు ముమ్మరం చేశారు.వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా సాధన, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక, విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సముచిత న్యాయం కోసం చేపట్టనున్న ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యోగ సంఘం సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. సమావేశానికి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో వాల్మీకి సంఘాల నాయకులు, ఉద్యోగులు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు, మేధావులు హాజరు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.జై వాల్మీకి.. జై జై వాల్మీకి అంటూ వాల్మీకి సమాజం ఐక్యతను చాటుతూ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# మండల బీజేపీ నూతన కమిటీ సభ్యుల నియామకం



**పెద్దవడుగూరు ఆగస్టు 9 మనంన్యూస్ :** బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దేవన రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి. నూతన జాతీయ జనతా పార్టీ కౌన్సిల్ సభ్యులు ఎన్నిక ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు దేవన రమేష్ రెడ్డి మాట్లాడుతూ. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు. ప్రతి ఇంటిలో భాగమై లబ్ధి పొందుతున్నారు కాబట్టి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఎక్కడ చూసినా బ్రహ్మరథం పడుతున్నారని అదేవిధంగా రాబోవు స్థానిక ఎన్నికలకు బిజెపి నూతన కమిటీ సభ్యులు ప్రజలలో ఉంటూ మమేకమై బిజెపి పార్ట బలోపేతా నికి కృషి చేయాలన్నారు.మండల బిజెపి నూతన కమిటీ సభ్యులు : ఆంజనేయులు, జోనల్ కిషన్ మోర్చా టి.తిమ్మారెడ్డి, జిల్లా స్పోక్స్ పర్సన్ చవ్వ రంగనాథ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. సుంకిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎం. రామాంజినేయులు, తాడిపత్రి మండల అధ్యక్షులు శేషనంద కొత్త కమిటీ వివరాలు:కో–శాఖాధికారి: అనంత రామకృష్ణ రెడ్డి ప్రధాన కార్యదర్శులు: 1. వి. వెంకటాచలపతి 2. కే. శ్రీనివాసులు ఉపాధ్యక్షులు: 1. సీవీరమణమూర్తి 2. కే.హరి 3.బి.శివారెడ్డి 4. పి.కృష్ణమూర్తి కార్యదర్శులు: 1.అజయ్ రెడ్డి,2. జి.చంద్రశేఖర్‌రెడ్డి ,3. ఎం. వెంకటేష్,4.టి.రము.కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు: బి. వీరారెడ్డి,కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు: 1. కే. శేషానంద రెడ్డి 2. వెంకటరామి రెడ్డి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు: పెద్దయ్య కొత్తగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు కోరారు.

# నీటి పొదుపే మార్గం.. ట్యాంకర్లతో సరఫరా

- కనేకల్ ఎస్ఎస్ ట్యాంక్‌లో అడుగంటిన నీటిమట్టం
- హెచ్ఎల్‌సీ నీరు వచ్చే వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**రాయదుర్గం ఆగస్టు 9 మనంన్యూస్ :** కనేకల్ ఎస్ఎస్ ట్యాంక్‌లో నీటిమట్టం అడుగంటడంతో ప్రస్తుతం తక్కువ మోతాదులోనే నీటి పంపింగ్ జరుగుతోందని రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో పట్టణ ప్రజలకు అవసరమైన స్థాయిలో తాగునీటిని సరఫరా చేయడం సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు. హెచ్ఎల్‌సీ కాలువకు నీరు వచ్చే వరకు పట్టణంలోని ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. అత్యవసర అవసరాలకు మాత్రమే నీటిని వినియోగిస్తూ అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# డీఎస్పీ కౌన్సిలింగ్ - ఒక్కటైన దంపతులు

- విడాకులు పొందిన జంటకు కొత్త జీవితం
- అర్ధరాత్రి దాకా సహనంతో కౌన్సిలింగ్
- ఇరు కుటుంబాల్లో వెల్లివిరిసిన ఆనందం

**ముదిగుబ్బ ఆగస్ట్ 9 (మనంన్యూస్) :** " పోలీసు అధికారులు అనుకోవాలే కాని ఏదైనా సాధిస్తారనడానికి ఇదొక నిదర్శనం.. భార్యాభర్తల మధ్య మనస్పర్థలేర్పడి వారు విడాకుల కోసం కోర్టు మెట్లెక్కారు.. విచారించిన న్యాయస్థానం తప్పని పరిస్థితుల్లో విడాకులు మంజూరు చేసింది. దీంతో వారు ఎడబాటుగా జీవిస్తున్నారు. కొన్నాళ్ళకు మళ్లీ తన భర్తతో జీవితాన్ని ఆశించిన భార్య తమ గ్రామానికి వెళ్లిన డీఎస్పీ జనార్దన్ రావు దృష్టికి తీసుకెళ్ళింది. దీంతో మానవతా దృక్పథంతో వెంటనే స్పందించిన డీఎస్పీ దంపతులకు కలిపే ందుకు చర్యలు తీసుకున్నారు. బెంగళూరులో నివసిస్తున్న ఆమె భర్తను ఇక్కడికి పిలిపించి తమదైన శైలిలో కౌన్సిల్లింగ్ ఇచ్చి వారిని ఒక్కటి చేసారు.... దీంతో ఇరు కుటుంబాల్లో అంతులేని ఆనంద క్షణాలు వెల్లివిరిసాయి. ఇలాంటి అరుదైన ఘటనముదిగుబ్బ మండలంలో చోటుచేసు కుంది...." వివరాల్లోకి వెళితే...పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన



అశ్విని, ఆమె భర్త శ్రీనివాసులు కుటుంబ విభేదాల కారణంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించి విడాకులు తీసుకున్నారు. ధర్మవరం డీఎస్పీ జగన్నాథ్‌రావు రెండు రోజుల కిందట నాగారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుంటున్న సమయంలో అశ్విని తన కుటుంబ సమస్యను డీఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. విషయాన్ని తెలుసుకున్న డీఎస్పీ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ముదిగుబ్బ రూరల్ సీఐ సునీత, పట్నం ఎస్సై మహమ్మద్ అర్షద్ వెంటనే బెంగళూరులో వున్న అశ్విని, భర్త శ్రీనివాసులును నచ్చజెప్పి ఇక్కడికి రప్పించారు. వారితోపాటు ఇరు కుటుంబ సభ్యులను ధర్మవరం డీఎస్పీ కార్యాలయానికి పిలిపించారు. అక్కడ ఫ్యామిలీ కౌన్సెలింగ్ అధికారుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ సందర్భంగా ఇరువర్గాల సమస్యలను సానుకూలంగా విని, కుటుంబ బంధాల ప్రాధాన్యతను వివరించారు. పరస్పరం అర్థం చేసుకోవడం, సహనం, సఖ్యత, ఒకరినొకరు గౌరవించుకోవడం ద్వారా కుటుంబ జీవితాన్ని సంతోషంగా కొనసాగించవచ్చని వారికి సూచించారు. కౌన్సెలింగ్ అనంతరం శ్రీనివాసులు తన భార్య అశ్వినితో కలిసి సఖ్యతగా కుటుంబ జీవితాన్ని కొనసాగించేందుకు అంగీకరించగా, అశ్విని కూడా తన భర్తతో కలిసి జీవించేందుకు అంగీకరించారు. దీంతో ఇరువురి మధ్య ఉన్న విభేదాలు తొలగి, ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో దంపతులను తిరిగిఒక్కటిచేశారు.కుటుంబసమస్యలను కౌన్సెలింగ్ ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించి, కుటుంబాలను నిలబెట్టేందుకు కృషి చేసిన పోలీసు అధికారులకు బాధితులు కృతజ్ఞతా భావంతో చేతులు జోడించడం గర్వించదగ్గ విషయం...

# ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ జీపు జాత

- హంద్రీ-నీవా పనులు పూర్తి చేసి అనంతపురం జిల్లాకు సాగునీరు అందించాలి
- ఆగస్టు 17న కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా
- సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి



**కణేకల్, ఆగస్టు 9 మనంన్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఆదివారం కణేకల్ మండలంలో జీపు జాత నిర్వహించారు. హనుమాపురం నుంచి ప్రారంభమైన జీపు జాత మాల్యం, కణేకల్, కణేకల్ క్రాస్, యర్రగుంట మీదుగా సాగింది. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా ధరలు తగ్గించడం, ఉద్యోగాలు కల్పించడం, నల్లధనం వెనక్కి తీసుకురావడం వంటి హామీలు ఇచ్చినాప్రజలకుఆశించిన ప్రయోజనం కలగలేదని విమర్శించారు. నిత్యావసర ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ ఆర్థిక సమస్యలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనం తపురం జిల్లా కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని హంద్రీ–నీవా కాలువ పనులను వెంటనే పూర్తి చేసి, శ్రీశైలం నుంచి తగిన నీటిని విడుదల చేసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్య కుటుంబాలకుఎక్స్‌గ్రేషియా, పంటలకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కూలీలకు ఉపాధి, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, మహిళలకు ఇచ్చిన హామీల అమలు, నిత్యావసర ధరల నియంత్రణ వంటి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.ఆగస్టు 17న అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా, సెప్టెంబర్ 1న ఢిల్లీలో 'చలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సంజీవప్ప,కేశవరెడ్డి,నాగార్జున, కణేకల్, బొమ్మనహాల్,గుమ్మగట్ట గౌస్‌పీర్,తిప్పేస్వామి, సులే మాన్, రవీంద్రనాథ్, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శికావలికోట్రేష్, సిపిఐయువజనసంఘాల నాయకులుదుర్గన్న,కుమార్,గోపీనాథ్, పద్మ, ఫాతిమ, కుమార్ నాయక్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# అమడగూర సోలార్ ప్రాజెక్ట్‌కు కృషి చేసిన ఎమ్మెల్యేకి కిసాన్ మోర్చా కృతజ్ఞతలు

**అమడగూరు ఆగస్టు 9 మనం న్యూస్ :** మండల పరిధిలోలో సోలార్ ప్రాజెక్ట్‌ను తీసుకు రావడంలో కృషి చేసిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి.పల్లె సింధూర రెడ్డి.కి భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్ కుమార్ రెడ్డి తెలిపారు.మండలంలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో అభివృద్ధికి అవకాశాలు ఏర్పడు తున్నాయని, అదే సమయంలో ప్రాజెక్ట్ కోసం భూములు కోల్పోతున్న రైతులప్రయోజనాలనుకూడాప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న.సొంత భూమి రైతులతో పాటు కౌలు రైతులను కూడా గుర్తించి. అర్హులైన కౌలు రైతులకు వెంటనే.కౌలు రైతు గుర్తింపు కార్డులు.జారీ చేసి, వారికి ప్రభుత్వ పరంగా లభించాల్సిన ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ప్రాజెక్ట్‌కోసం భూములు కోల్పోతున్న రైతులకు.



న్యాయమైన పరిహారంతో పాటు, ప్రతి ప్రభావిత కుటుంబంలో అర్హత ఉన్న ఒకరికి ఉద్యోగం లేదా స్థిరమైన ఉపాధి కల్పించే విధంగా.చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాజెక్ట్ ద్వారా ఏర్పడే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో స్థానిక రైతులు, యువతకు ప్రాధాన్యతఇవ్వాలనిఅధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో.పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న పాడి రైతులు, గొర్రెల పెంపకంపై ఆధారపడుతున్న రైతులను కూడా గుర్తించి, సోలార్ ప్రాజెక్ట్ కారణంగా వారి జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా తగిన న్యాయం చేయాలని కిసాన్ మోర్చా తరఫున కోరారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా కౌలు రైతుల రాష్ట్ర కో–కన్వీనర్ సోమగుట్ట హనుమంత్ రెడ్డి.కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి.కౌలు రైతులఓబీసీ మండల కన్వీనర్ జగదీశ్ తదితరులు మాట్లాడారు.మండలంలోనివివిధ గ్రామాల్లో కిసాన్ మోర్చా నాయకులు పర్యటించి, సోలార్ ప్రాజెక్ట్‌తో పాటు రైతులు, కౌలు రైతులు, పాడి రైతులు, గొర్రెల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తామని తెలిపారు. గ్రామాల్లో మరిన్ని సమస్యలు గుర్తిస్తే వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల ద్వారాపరిష్కారానికికృషి చేస్తామని పేర్కొన్నారు. అమడగూరు ప్రాంతంలో సోలార్ ప్రాజెక్ట్‌తో పాటు.వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, పాడి పరిశ్రమ, ఆహార శుద్ధి పరిశ్రమలు మరియు ఇతర ఉపాధి అవకాశాలను మరింతగా తీసుకువచ్చి స్థానికరైతులు,యువతకు ప్రయోజనం కల్పించాలని. ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆకతాయిల ఆట కట్టించిన పోలీసులు

పుట్టినరోజు వేడుకల పేరుతో హంగామా..

బైక్‌లపై ప్రమాదకర విన్యాసాలు

తొమ్మిది మంది యువకులపై కేసు నమోదు..

సీఐ శివరాముడు ఆధ్వర్యంలో కౌన్సెలింగ్



**పుట్టపర్తి (ముదిగుబ్బ) ఆగస్టు 9 మనంన్యూస్** : పుట్టినరోజు వేడుకల పేరుతో బహిరంగ ప్రదేశంలో హంగామా చేస్తూ, ద్విచక్ర వాహనాలపై ప్రమాదకర విన్యాసాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన తొమ్మిది మంది యువకుల ఆటను పోలీసులు కట్టించారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ ఆదేశాలమేరకుపోలీసులుచర్యలు చేపట్టారు. ముదిగుబ్బ మండలం ఇందుకూరు గ్రామంలో తొమ్మిది మంది యువకులు కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశంలో కేక్ కట్ చేసి,అనంతరం ద్విచక్ర వాహనాలపై ప్రమాదకరంగా విన్యాసాలు చేస్తూ హంగామా చేసినట్లు పోలీసులు గుర్తించారు. యువకుల ప్రవర్తనతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు సమాచారం. ఈ విషయం పోలీసులదృష్టికిరావడంతోయువకులనుపోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారించారు. ఘటనపై కేసునమోదు చేసి,సీఐశివరాముడు ఆధ్వర్యంలో యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించేలావ్యవహరించడం, ద్విచక్రవాహనాలతోప్రమాదకర విన్యాసాలు చేయడం వల్ల ప్రమాదాలు జరిగి ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పోలీసులు యువకులకు వివరించారు. ఇకపై ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠినచర్యలుతప్పవని హెచ్చరించారు. యువత చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,పుట్టినరోజువేడుకలను ఇతరులకు ఇబ్బందికలగకుండా ప్రశాంతంగానిర్వహించుకోవాలని సీఐశివరాముడు సూచించారు. పోలీసులు తీసుకున్న చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

## అమర వీరుడి స్మరణకు ఘన నివాళి

నేడే మూడ్ మురళి నాయక్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ

గోరంట్ల మండలం కళ్లితండా ముద్దుబిడ్డకు చిరస్థాయి గౌరవం






**గోరంట్ల ఆగస్టు 9 మనంన్యూస్** : దేశ రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలను అర్పించిన గోరంట్ల మండలం కళ్ళి తండాకు చెందిన అగ్నివీర్ మూడ్ మురళి నాయక్ స్మారకార్థం ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని నేడు (ఆగస్టు10) ఉదయం 10 గంటలకు పుట్టపర్తిలోనిశ్రీరామం పార్క్, ఎగుమవల్లీలో ఘనంగా ఆవిష్క రించనున్నారు. దేశ సేవలో వీరమరణం పొందిన మురళి నాయక్ త్యాగాన్ని స్మరించుకుంటూఈకార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. గోరంట్ల మండలంకల్లితండాలో జన్మించిన మురళి నాయక్, దేశ రక్షణ కోసం సైన్యంలో సేవలందిస్తూ వీర మరణంపొందారు. ఆయన త్యాగాన్ని చిరస్మరణీ యంగా నిలిపేందుకుకాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కళ్ళితండా ముద్దుబిడ్డగా, దేశ సేవలో అమరుడైన మురళి నాయక్ సేవలను స్మరించు కుంటూఈవిగ్రహాన్ని ఆవిష్కరించ నున్నారు. శ్రీ సత్య సాయి జిల్లాసైనిక్ వెల్ఫేర్ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఎన్. శ్యామ్ ప్రసాద్, ఐఏఎస్ కార్య నిర్వహణలో ఏర్పాట్లు చేపట్టారు. సైనిక్ వెల్ఫేర్ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో కార్యక్రమం నిర్వహించనున్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళి నాయక్‌సేవలు భావితరాలకుస్ఫూర్తిగానిలుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. యువతలో దేశభక్తి,సైనిక సేవపట్లస్ఫూర్తినిపెంపొందించేలా కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లుతెలిపారు. కళ్ళితండానుంచిదేశసరి హద్దుల వరకుసాగిన మురళినాయక్ సేవా ప్రస్థా నానికి గుర్తుగా నేడు కాంస్య విగ్రహం ఆవిష్కృతం కానుం డటంతోకుటుంబసభ్యులు, గ్రామస్తులు, మాజీ సైనికులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అమర జవాన్‌కు ఘన నివాళులు అర్పించనున్నారు

# మహిళలు,చిన్నారుల భద్రతపై అవగాహన ర్యాలీ

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై రాఘవయ్య



**పెనుకొండ ఆగస్టు 9 మనం న్యూస్ :** జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, ఆదేశాల మేరకు దుద్దెబండ గ్రామంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల నివారణకు సంబంధించి అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. కియా ఎస్సై రాఘవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు ఐసీడీఎస్ సిబ్బంది, ఆశా వర్కర్లు, శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవయ్య గ్రామ ప్రజలకు మహిళలు, బాలలపై జరిగే నేరాలు,వాటినివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అదే విధంగా సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యత, రోడ్డుప్రమాదాల నివారణ, ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణతదితరఅంశాలపైప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగాఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించవద్దని సూచించారు. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. మహిళలు, బాలలపై నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, నేరాల నియంత్రణ లో ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది, ఆశా వర్కర్లు, శక్తి టీమ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా క్రీడా పోటీలు



**హిందూపురం ఆగస్టు 9 (మనంన్యూస్) :** హిందూపురం పట్టణంలో ఎస్‌డిజిఎస్ కలశాల గ్రౌండ్‌లోఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ క్రీడా పోటీలను నిర్వహించినట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు, లాయర్ ఇందాద్, మరియు లాయర్ శివశంకర్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందనిపేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ 91 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం పోరాడటంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలియజేసి,విజేతలకుబహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలోఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లాఅధ్యక్షులు నరసింహమూర్తి , బద్రినాథ్, అభి, గౌరీ శంకర్, అర్జున్, కార్తీక్, మోహన్, లక్ష్మీ నారాయణ,చరణ్,దినేష్, అదేవిధంగా విద్యార్థులు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పులేరు శివారులో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపుదాడి

- 8 మంది అరెస్ట్.. రూ.21,350 నగదు స్వాధీనం



**గోరంట్ల, ఆగస్టు 9 మనం న్యూస్ :** గోరంట్ల మండలంలో పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు తావులేదని.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని సీఐ బోయ శేఖర్ ఘాటుగా హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేకాట స్థావరాలు ఏర్పాటు చేసి యువతను, ప్రజలను చెడు వ్యసనాల వైపు మళ్లించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడైనా పేకాట, జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే దాడులు నిర్వహించి, నిర్వాహకులు, పాల్గొనే వారిపై చట్టపరమైనచర్యలుతీసుకుంటామని తెలిపారు. సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం పోలీసు సిబ్బందితో కలిసి గోరంట్ల మండలం పులేరు గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.21,350 నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాట,జూదం వంటి కార్యకలాపాల వల్లకుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, యువత భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని సీఐ పేర్కొన్నారు. ప్రజలు కూడా ఇటు వంటి అసాంఘికకార్యకలాపాలపై పోలీసులకు సమాచా రం అందించిసహకరించాలనికోరారు. పేకాట స్థావరాలను నిర్వహించే వారైనా, వాటిలో పాల్గొనే వారైనా ఉపేక్షించేదిలేదని..చట్టాన్నిఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ బోయశేఖర్‌స్పష్టం చేశారు. పోలీసులదాడులతో పేకాటనిర్వాహకుల్లో ఆందో ళన మొదలైంది. మండలంలోఇలాంటి కార్యకలా పాలు ఎక్కడజరుగుతున్నా సమాచారంసేకరించి నిరంతర నిఘా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు

# ఘనంగా యువజన కాంగ్రెస్ 66 ఆవిర్భవ దినోత్సవం వేడుకలు



**కదిరి ఆగస్టు 9 మనంన్యూస్:** యువజన కాంగ్రెస్ 66వ దినోత్సవ వేడుకలను కదిరి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగానిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఎగురవేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నాయకులు భోజనాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పిఎస్ అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ తేజ్ నాయుడు ఆదేశాలమేరకురాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంటా గోపి విజయ్ కుమార్ సూచనలతో శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. యువజన కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం బైక్ ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞను చేయడం జరిగిందనన్నారు. ఈ కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె ఖదబకష్ అష్రఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాబా ఫక్రుద్దీన్ అధ్యక్షతన జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పిఎస్ అహ్మద్ హుస్సేన్, రాష్ట్ర బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలకృష్ణ యాదవ్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇందాదుల ఖా న్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇర్ఫాన్, మైనార్టీ నాయకులు షౌకత్ అలీ ఖాన్, సుధాకర్, యువజన కాంగ్రెస్ రూరల్ నాయకుడు మసూద్ భాషా, సుహేల్, బాబా నియోజకవర్గ ఉపాధ్యక్షుడు, మహమ్మద్ హుస్సేన్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# హరిత సైనికుడు



- 120 నిమిషాల్లో 150 మంది పౌరుల భాగస్వామ్యంతో
- ఓ యుద్ధంలా హెచ్ ఎల్ సి కాలువ ప్రక్షాళన
- సైన్యంలో సైనికుడై కదిలిన అనంతపురం అనిల్
- 5వేల కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు డంపింగ్ యార్డ్‌కు తరలింపు
- క్లీన్ అండ్ గ్రీన్ అనంతపురం కోసం ప్రజా ఉద్యమానికి శ్రీకారం
- తొలి రోజు రోటరీ క్లబ్, కాక్రోచ్, ఎస్సార్ డిఫెన్స్, అనంత యువత, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ బృందం చేయూత
- బృహత్తర కార్యక్రమాలకు అనంత ప్రజానీకం అడుగడుగునా అభినందనలు

**అనంతపురం, ఆగస్టు 9 మనం న్యూస్ :**
ఒక్కడై రావడం ఒక్కడిగా మార్పు కోసం. ఏదైనా ఒక్కరితోనే మొదలవుతుందనీ, చెప్పనవసరం లేదు ఏ చరిత్ర తీసుకున్న అవును అదే నిజమనిపిస్తుంది. అందులో ఇది కూడా ఒక ఉదాహరణగా చరిత్రపుటలో ఎక్కనుందా అనంతపురం నగర పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం పౌర బాధ్యతను చాటుతో ప్లాస్టిక్ తో ఢీకొట్టేందుకు ఒక్క అడుగు అటువైపుకు వేసి వందలాది మందిని ఆ వైపుకు ప్రేరేపితం చేసి డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ తన పేరును సార్థకం చేసుకుంటున్నాడు. హెచ్‌ఎల్‌సికాలువలో ప్లాస్టిక్ ప్రక్షాళనకు సైన్యంగా సైనికుడై... కనీవిని ఎరగని రీతిలో హెచ్‌ఎల్‌సి కాల్వలో అపరిశుభ్రతను పారదోలేలా ప్రక్షాళనకు అనంతపురం పౌరులను భాగస్వాములుగా చేసుకున్నాడు. 120 నిమిషాల్లో 150 మంది పౌరుల భాగస్వామ్యంతో దాదాపు 5,000 కిలోల ప్లాస్టిక్, చెత్త తొలగింపు చేపట్టారు. నగర పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల పౌర బాధ్యతను చాటుతూ అనంతపురంలో దాదాపు 150 మంది పౌరులు ఒక్కటై హెచ్‌ఎల్‌సీ కాలువను శుభ్రం చేశారు. ప్లాస్టిక్, చెత్తతో నిండిపోయిన కాలువను కేవలం 120 నిమిషాల్లో శ్రమదానంతో శుభ్రం చేసి, సుమారు ఆరు ట్రాక్టర్ లోడ్లకు సమానమైన దాదాపు 5,000 కిలోల ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను తొలగించారు. క్లీన్ డ్రైవ్ ఫర్ ఎ క్లీన్ అండ్ గ్రీన్ అనంతపురం పేరుతో... పేరుతో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమాన్ని డిస్కవర్ అనంతపురం, రోటరీ క్లబ్ ఆఫ్ అనంతపురం, ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీ అనంతపురం యువత సంయుక్తంగా చేపట్టాయి. డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకులు ఏ.జి. అనిల్ కుమార్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగరంలోని వివిధ వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తను స్వయంగా తొలగిస్తూ పౌరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 150 మంది పౌరుల సమిష్టి శ్రమ చూస్తే ఎవరైనా సరే కరచాల ధ్వనులతో హర్షం వ్యక్తం చేయాల్సిందే. చాలాకాలంగా ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలతో నిండిపోయిన హెచ్‌ఎల్‌సీ కాలువను శుభ్రం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. 120 నిమిషాల పాటు సాగిన ఈ శుభ్రత



కార్యక్రమంలో దాదాపు 5,000 కిలోల వ్యర్థాలను తొలగించడం కార్యక్రమం స్థాయిని, పౌరుల భాగస్వామ్యాన్ని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమ విజయవంతం కావడంలో పలువురు వ్యక్తులు, సంస్థలు కీలక పాత్ర పోషించాయి. రోటరీ క్లబ్‌కు చెందిన ఏ.జి. వేణుగోపాల్ రెడ్డి, సుధీర్‌కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడంలో కీలకంగా వ్యవహరించారు. అలాగే అనంతపురం కాక్రోచెస్‌కు చెందిన సోహైల్, నందా, లోకేష్ వారి బృందం శుభ్రత కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కాలువలోని ప్లాస్టిక్, చెత్తను తొలగించడంలో కీలకంగా సహకరించారు. ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీకి చెందిన సంజీవ్ రెడ్డి, వారి బృందం కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించారు. వారి భాగస్వామ్యంతో పాటు అనంతపురంయువత పెద్దసంఖ్యలోపాల్గొనడం కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేసింది. మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల చురుకైన భాగస్వామ్యం కూడా తోడైంది. ఈ కార్యక్రమానికి మరో ప్రధాన ఆకర్షణగా అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్,వారిబృందంస్వయంగాపాల్గొని శుభ్రత కార్యక్రమం లో చురుకుగా పనిచేయడం నిలిచింది. పౌరులతో కలిసి మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలోపాల్గొనికాలువనుశుభ్రంచేయడం ద్వారాప్రజలు-పాలక వ్యవస్థ కలిసి పనిచేస్తే నగర పరిశుభ్రతలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే సందేశాన్ని ఈ కార్యక్రమంతో చూపించారు. పౌరులు-మున్సిపల్ కార్పొరేషన్ కలిసి పనిచేయడానికి ఇదొక చక్కటి ఉదాహరణగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఒక ప్రాంతాన్ని శుభ్రం చేసే కార్యక్రమంగా కాకుండా పౌర భాగస్వామ్యం, స్వచ్ఛంద సంస్థల కృషి, యువత చొరవ, మున్సిపల్ యంత్రాంగం సహకారం కలిసి పనిచేస్తే నగరంలోని దీర్ఘకాలిక సమస్యలను కూడా పరిష్కరించవచ్చని నిరూపించింది. ఈ సందర్భంగా డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకులు ఏ.జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఉద్దేశ్యం కేవలం హెచ్‌ఎల్‌సీ కాలువను శుభ్రం చేయడం మాత్రమే కాదని, నగర పరిశుభ్రతలో ప్రతి పౌరుడిని భాగస్వామిని చేయడం ద్వారా ఒక నిరంతర ప్రజా ఉద్యమాన్ని నిర్మించడమే లక్ష్యమని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చగా ఉంచేందుకు ప్రజలు తమ సమయాన్ని, శ్రమను అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ కార్యక్రమానికి లభించిన స్పందన స్పష్టం చేసిందన్నారు. ప్రతివారం ఓ కార్యక్రమానికిశ్రీకారం... ప్రతివారం అనంతపురం నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఇలాంటి శుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తామని, నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ అనంతపురంగా తీర్చిదిద్దేందుకు నిరంతర ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తామని అనిల్ కుమార్ తెలిపారు. చెత్త తొలగించడం మాత్రమే కాదు... మళ్లీ చెత్త పేరుకుపోకుండా చూడాలని ప్రతిజ్ఞ చేశారు. కాలువలు, డ్రైనేజీలు, బహిరంగ ప్రదేశాల్లోకి ప్లాస్టిక్, చెత్త చేరకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఒకసారి వేల కిలోల చెత్తను తొలగించడం తాత్కాలిక పరిష్కారం మాత్రమేనని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే శాశ్వత మార్పు సాధ్యమవుతుందని వారు తెలిపారు. హెచ్‌ఎల్‌సీ కాలువ శుభ్రత కార్యక్రమం అనంతపురంలో ఒక కొత్త పౌర భాగస్వామ్యానికి నాంది పలికిందని చెప్పవచ్చు. ప్రజలు,యువత,స్వచ్ఛంద సంస్థలు, మున్సిపల్ అధికారులు ఒకే లక్ష్యంతో కలిసి పనిచేస్తే నగరాన్ని మరింత పరిశుభ్రంగా మార్చడం సాధ్యమేనని ఈ కార్యక్రమం నిరూపించింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన150 మంది పౌరులు, రోటరీ క్లబ్ సభ్యులు, అనంతపురంకాక్రోచెస్‌బృందం,ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీ, అనంతపురం యువత, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వారి బృందానికిలిలి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. హెచ్‌ఎల్‌సీ కాలువ శుభ్రతతో ఈ ఉద్యమం ఆగిపోదని, ప్రతి వారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో మరిన్ని శుభ్రత కార్యక్రమాలునిర్వహించి "క్లీన్‌అండ్‌గ్రీన్ అనంతపురం"లక్ష్యంగానిరంతరప్రజాఉద్యమాన్ని కొనసాగిస్తామని డిస్కవర్ అనంతపురం అనిల్ వెల్లడించారు.



# డీఎస్సీ అక్రమాల నుంచి ఇసుక దోపిడీ వరకు.. సవితపై ఉషశ్రీ చరణ్ ఫైర్!

విషయంలో ప్రభుత్వం పారదర్శ కంగా వ్యవహరించాలని ఉషశ్రీ చరణ్ డిమాండ్ చేశారు. ఉద్యోగం కోసం సంవత్సరాల తరబడి చదువుకున్న నిరుద్యోగ యువత ఆశలను నీరుగార్చే విధంగావ్యవహ రించడం సరికాదన్నారు. డీఎస్సీ వ్యవహా రంపై వస్తున్న ఆరోపణలు, అభ్యర్థుల అనుమానాలకు తెరపడాలంటే స్వతంత్ర సీబీఐ విచారణ ఒక్కటే మార్గమని ఆమె పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ వ్యవహారానికి నైతికబాధ్యత వహించి రాజీనామా చేయాలి. నిరుద్యోగుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే పరిస్థితిని ప్రభుత్వం వెంటనే సరిదిద్దాలి" అని ఉషశ్రీ చరణ్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మంత్రి సవితమ్మ ను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలో మద్యం ధరలు, ఇసుక, అక్రమరవాణా, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందన్నారు. మద్యం అధిక ధరల విషయంలో ప్రజలపై పడుతున్న భారంపై ప్రభుత్వం స్పందించాలని, ఇసుక వ్యవహారంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల పేరుతో ఇసుకను కర్ణాటక కు తరలిస్తున్నారంటూ తాను ఆరోపణలు వింటున్నామని, దీనిపై మైనింగ్, పోలీస్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. అయితేవైసీపీ నాయకులు, కార్యకర్తల విషయంలో మాత్రం పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని ఆమె ఆరోపిం చారు. నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణాపై వస్తున్న ఫిర్యాదులను అధికారులు పరిశీలించాలని ఉషశ్రీ చరణ్ కోరారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా అధికారులు మౌనం వహిస్తే ప్రజల్లో అనుమానాలు మరింత పెరుగుతాయని అన్నారు. అధికారపార్టీకి ఒకన్యాయం..ప్రతిపక్షానికి మరో న్యాయం ఉండకూడదు. చట్టం అందరికీ సమా నంగా ఉండాలి" అని ఆమె వ్యాఖ్యానించారు. ఇటీవల దేవరపల్లిలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ అధికార పార్టీ నాయకులు, పోలీసు అధికారులు ఇకనైనా వాస్తవ పరిస్థితులను గుర్తించాలని ఉషశ్రీ చరణ్ సూచించారు. ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎవరినైనా భయపెట్టడం ఎక్కువ కాలం కొనసాగదని అన్నారు. గోరంట్లమండలంలో గతంలోవైసీపీకిచెందిన మాజీ సర్పంచ్కు బోర్ వేస్తున్న సమయంలో బెదిరింపులు, ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపించారు. గతంలో వైసీపీలో బడా నాయకులుగా చలామణి అయిన కొందరు ప్రస్తుతం అధికార పార్టీలో చేరి రాజకీయ ఒత్తిళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. పార్టీలు మారి అధికార పక్షంలో చేరిన కొందరు నాయకులు ఇప్పుడు తమపై, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఉషశ్రీ చరణ్ అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక అర్హత మీకు ఉందా?" అంటూ ఆమె ఘాటుగా ప్రశ్నించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, అధికారంలో శాశ్వతంగా ఎవరూ ఉండరని వ్యాఖ్యానించారు. మా ప్రభుత్వం వస్తే మూల్యం చెల్లించుకోవాల్సిందే..అక్రమాలకు పాల్పడిన వారిపై భవిష్యత్తులో చట్టపరమైన చర్యలు తప్పవని ఉషశ్రీ చరణ్ హెచ్చరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుంది. అప్పుడు ఇప్పటి వ్యవహారాలపై సమగ్రంగా విచారణ ఉంటుంది. తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందే. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడితే మూల్యం చెల్లించుకోవడం తప్పదని అని ఆమె అన్నారు. మంత్రి సవిత గతంలో ప్రకటించిన పథకాలు, పంపిణీలపై కూడా ఉషశ్రీ చరణ్ ప్రశ్నలు సంధించారు. మహిళలకు అందజేస్తామని చెప్పిన టైలరింగ్ మిషన్లు ఏమయ్యాయని, వాటి పంపిణీపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలు, ప్రచార కార్యక్రమాలు కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రయోజనంకలిగే విధంగా ప్రభుత్వం పనిచేయాలని అన్నారు. బూత్ కమిటీ సభ్యులకు డబ్బులు పంచి ఎన్నికలు గెలుస్తామనుకోవడం పగటి కలే..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అధికార పార్టీపై ఉషశ్రీ చరణ్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. బూత్ కమిటీ సభ్యులకు డబ్బులు పంపిణీ చేసి, వైసీపీ నాయకులు, కార్యకర్తలను బెదిరించి గ్రామాల నుంచి వెళ్లగొడితేసర్పంచ్‌ఎన్నికలను ఏకపక్షంగా గెలుచుకోవచ్చని కొందరు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో డబ్బు, బెదిరింపులు, అధికార దుర్వినియోగంపనిచేయవు. తుదినిర్ణయంప్రజలదే అని అన్నారు. బెస్ట్ యూనివర్సిటీ వ్యవహారాన్ని ప్రస్తావించిన ఉషశ్రీ చరణ్, అక్కడికి వెళ్లి కొందరు నాయకులు సంబంధిత వ్యక్తులను బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు. ప్రభుత్వ భూములు, ఫ్రీహోల్డ్ భూముల విషయంలో కూడా అక్రమాలు జరుగుతున్నాయంటూ విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ఫీజురీయింబర్స్‌మెంట్.. నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ?3,000 నిరుద్యోగ భృతి హామీని అమలు చేయాలని ఉషశ్రీ చరణ్ డిమాండ్ చేశారు. విద్యార్థులు, డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, నిజమైన క్రీడాకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి తరఫున పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు సమరం ఆగదు.. అధికార దుర్వినియోగం, అక్రమాలపై ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తాం" అని ఉషశ్రీ చరణ్ స్పష్టం చేశారు




# నాటి కుసుమగిరి పురమే...నేటి కుందుర్పి



కుందుర్పి ,ఆగస్టు, 9 మనన్యూస్ ;

నాటికుసుమగిరి పురమే నేటి కుందుర్పి గ్రామంగా కాలక్రమేణా నామం రూపాంతరం చెందినది ఒక కథనం. ఈ క్రమంలోనే కుందుర్పమ్మ కొండపైన స్వయంభువుగా గ్రామ దేవత వెలసడంతో కుందుర్పి గ్రామం అని నామకరణం వచ్చినట్లు మరోకథనంచే తెలుస్తుంది. అలనాడు రాజులు అంతరించి పోయారు. రాజులు రాజ్యాలు కనుమరు గైయాయి. పాలేగాళ్ళు పాలన పాతన మైపోయింది. నేడు ప్రజా ప్రభుత్వాలు అవత రించాయి. నేడు ప్రభుత్వాలు అవతరించి అనేక శతాబ్దాలు గడుస్తున్నా రాజ్యాల రాజులు నాటి వైభవాన్ని స్మరిస్తున్నారంటే కళాఖండాలు, శిల్పకళా చాతుర్యాన్ని చిహ్నాలు నేటి కి మిగిలి ఉండడమే ఇందుకు తార్కాణంగా చెప్పవచ్చు. గత చరిత్ర ఘనంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న. మండల కేంద్రమైన కుందుర్పిలో భౌగోళిక దృష్ట్యా నాలుదిశలు ఎటు చూసినా పెద్ద పెద్ద కొండలు గుట్టలే దర్శనమిస్తాయి అనుకుంటే పొరపాటే. ఇది గ్రామం కాదు. ఇది చరిత్ర శక్తి సంపద మూడు కలయిక.కుందుర్పి అంటే పేరు కాదు అదిఒక ఒక చరిత్ర అది విశ్వాసం అది మహిమ. ఇది సామాన్య గ్రామం కాదు.ఇది వజ్రాల వైడుర్యాలు పుట్టిన భూమి.ఇది సాధారణ కొండకాదు.ఇది చరిత్రకు సజీవ సాక్ష్యం. ఈ గిరి శిఖారాగ్ర భాగన 5అడుగుల శిఖరం నిర్మించారు. పలు కొలనులు ధాన్యాగారం,వ్యాయమ శాల, వింత సంఘటనలు, అనుసంధానంగా ఉన్న అక్కా చెల్లెళ్ళు కొలనులు వెలిసాయి. ఈగిరి 300 ఎకరాలులో గ్రామము 4.621హెక్టరులులో విస్తరించిందినది. పరిడిల్లిన పచ్చదనం మద్యన ఆహ్లాదకరమైన వాతావరణంలో గొప్ప మహిమాన్వితరాలు, భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా గ్రామ దేవత పులిపైన అధిష్టించేలా కొలువు దీరారు. ఈ కుసుమగిరి కొండల్లో నాడు వజ్రాలు, వైడుర్యాయాలు, గుప్తనిధులకు కొదవలేదని గత పూర్వీకులు ద్వారా సమాచారం తెలిసింది. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం జాతర ప్రతిఏటా జరుగుతుంది.తొలత గ్రామ దేవతకు పూజాచేసాక రథం లాగుతారు.ఇమెకు పూజ చేయక పోతే ఒక అడుగు ముందుకు కదలదు. ఇక్కడ నైపుణ్యమైన రాతి కట్టడాలు కోటలు దేవాలయాలు అనేకం వెలిశాయి. శత్రు రాజుల దాడులు పరిరక్షణ కోసం నేటికీ పలు కోట గోడలు, పిరంగులు, కోట బురుజులు, చెక్కుచెదరలేదు. మరికొన్ని కోటలు, మెట్లు మార్గం, నేడు శిధిలావ్యవస్థితికి చేరుకొని నాడు నిరాధారణ నీడలో కుసుమగిరి పురం మగ్గింది. నాడు కేసరిపురం, సాకేతిపురం, శివపురం, పార్వతీపురం, కుసుమగిరిపురం, ఇలా అయిదు పురాల నామాలతో కలయికగా ఉండేదని, నాటి ఐదు పురముల కలయిక కుసుమగిరి పురమే కాలక్రమేనా నేడు కుందుర్పి గ్రామంలో అవతరించిందని చరిత్ర ద్వారా తెలు స్తుంది.ఏడు ముగాలు కలవు. అయితే గత చరిత్ర కుసు మగిరి పురానికి ఉన్న అభివృద్ధి నోచుకోలేక కుంట పడినది. గ్రామం ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశలో బుడి బుడి అడుగులు వేసేలా పయనించేందుకు బాటలు వేసుకునేందుకు నాంది పలికిన విషయం విదితమే. ఇక్కడ అత్యంత ఘన చరిత్ర ఉన్న అభివృద్ధికి నోచుకోని వైనాన్ని అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ పాలకులు గుర్తెరిగి పురాతన దేవాలయాలు జీర్ణ ఉద్ధరణ కోసం రూ,74 లక్షలు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తమ వంతు సర్కార్ సహకరించడం హర్షదాయకం. ఆనాటి అపారమైన చరిత్రను శిల్పకళా ప్రభావాన్ని తనలో విలీనం చేసుకొని ఆనాటి జన జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా గుర్తులు నేటికీ ఇంకా సాక్షాలుగా మిగిలాయి. కుందుర్పి రాజ్యసీమలో సర్వ దేవాలయాలకు నిలయంగా ప్రసిద్దిగాంచింది. ఇక్కడ అత్యంత సుందరంగా నిర్మించిన వందలాది దేవాలయాలకు కొదవలేదని చెప్పడంలో సందేహం లేదు. జిల్లాలోనే పురాతన ఆలయాలు ఘనచరిత్రకు పుట్టినిల్లు కుందుర్పి అని ఆ శాఖ జిల్లా అధికారులు గుర్తించారు. ఇక్కడ వెలసిన అత్యంత ప్రధానమైన అపార ఘన చరిత్ర కల ఆలయాలు శ్రీ వీరభద్ర, పేట చెన్నకేశవ, కోట లక్ష్మీనరసింహ, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర, శ్రీ కోదండ రామ లక్ష్మణ సీత, హరిహర, పంచలింగాల ఆలయం, నీలకంఠేశ్వర, శివాలయం, మల్లికార్జున, చంద్రమౌళేశ్వర, ఇలా ఆలయాలు పూర్వ వైభవాన్ని గ్రామ ప్రజలు కథలు కథలుగా పెద్దలు చెప్పుకుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా కేంద్రానికి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కుందుర్పి గ్రామం 87 కిలోమీటర్లు దూరంలో కలదు. ఈగ్రామంలో గ్రామ దేవత శ్రీ శక్తికి ప్రతిరూపంగా నిలిచిన సముద్ర భూమట్టానికి 3,000వేల అడుగుల ఎత్తులో కొండపైన స్వయంభువుగా ఆదిశక్తి దేవత వెలిసింది. అదేవిధంగా కొండ క్రింది భాగంలోనూ కుందుర్పమ్మ ఆలయం ప్రతిష్ట చేసేనది వెలసినది. భక్తులు కోరిన కోరికలను తీర్చే కుందర్పమ్మ భక్తుల పాలిట కొంగు బంగారంగా విరజల్లు తుంది. పాల్య గాడు ఈ కోటపైన శత్రువులు రక్షణకు అనేక కోటలును కట్టాడు. ఆ కోటలు నేడు శీతలవ్యవస్థికి చేరాయి. కొన్ని నేటికీ చెక్కు చదర లేదు. 1638-1641లో మధ్యన పెనుగొండ పాలకుడైన పెద్దకోనేటి నాయుడు ఏలు బడిలో రాజ్యాన్ని కుందుర్పి నుంచి రాయదుర్గం ప్రాంతాలకు విస్తరించారు. ఈ నేపథ్యంలో నాడు పరిపాలించిన పాళ్యగాలను కోనేటి నాయుడు మొదటివాడు. ఈ కోనేటి నాయుడు కర్ణాటకలోని బీజాపూర్ సుల్తాన్ కు పెనుగొండ గ్రామాన్ని అతనికి బహుమానంగా క్రీస్తు శకం 1652 లో ఇచ్చినట్టు చరిత్ర

- ■ పురాతన ఆలయాలకు పుట్టినిల్లు
- ■ చరిత్రకు సజీవ సాక్ష్యంఈ కొండ
- ■ పాలేగాళ్ళ పాలనకు ఈ గ్రామం అడ్డా
- ■ కొండపైన స్వయంభువుగా వెలసిన కుందుర్పమ్మ
- ■ గుప్తనిధుల భూమి ఖిల్లాగా గిరి
- ■ వజ్రాలు, వైడుర్యాయాలు లభ్యమైన ప్రాంతం
- ■ 3,000 వేల అడుగుల ఎత్తులో వెలసిన ఏకశిలకొండ
- ■ రాయదుర్గం హండెరాజును తరిమికొట్టిన కొ,నాయుడు
- ■ పెనుకొండ గ్రామాన్ని సూల్తాన్‌కు స్వాధీనం చేసిన కొనాయుడు
- ■ చరిత్ర శక్తి సంపద మూడు కలయికే కుందుర్పి



చెబుతుంది. అప్పటి నుండి కోనేటి నాయుడు ఆధీనంలో కుసుమగిరిపురం గ్రామం ఉండేది. అతను పెనుగొండ నుండి కుసుమగిరి పోయేటప్పుడు పెనుగొండలో అనేక విగ్రహాలను ఇక్కడికి తీసుకొచ్చి ఇక్కడే ప్రతిష్ట చేసినట్టు తెలుస్తోంది. తద్వారా ఈ చుట్టు ప్రక్కల గ్రామాల సైతం ప్రజలు వందల దేవాలయాలు నిర్మించేటప్పుడు కుందుర్పి గ్రామం నుంచే విగ్రహాలను తీసుకుపోయి ప్రతిష్ట చేసేవారు. రాయదుర్గంలో కోటను మరొక పాల్యే గాడు హండేరాజు పరిపాలించాడు. అతని గ్రామంలో మరికొందరికి కలహాలం రేగింది. ఈ పాల్యే గాడిని తరిమి కొట్టడానికి కుందుర్పి కోనేటి నాయుడు సహా యం కోరినట్టు తెలుస్తుంది. ఆనాడు కోనేటి నాయుడు పెద్ద కొండపై అనేక చోట్ల కోటలను నిర్మించాడు. ఈ కొండ పైన మహిషా మర్దిని శిలా విగ్రహం ఉన్న గుడి నేటికీ కలదు. జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్న ఈ కోట కొండ. ఈ కొండలో అక్కడక్కడ గుప్త నిధులు కొదవలేనట్లు అలనాటి పూర్వ పెద్దలు పూర్వ పెద్దల ద్వారా తెలుస్తుంది. క్రీస్తు శకం 1509-29లో శ్రీకృష్ణదేవరాయలు ఆలయంలో ఇక్కడ దేవాలయాలకు పూజలు పునస్కారాలు పెద్దగా నోచుకోకపోయిన సుందరమైన దేవత మూర్తులకు విగ్రహాలకు భద్రత రక్షణ కవచంగా ఉంటుందని ఇక్కడ అనేక దేవాలయాలు నిర్మించారు. గుప్తనిధుల కోసం



దుండగులు తీవ్రంగా ఆనాటి నుంచి నేటి వరకు అన్వేషణ జరుగుతూనేఉన్నారు.వేటగాళ్లుగుప్తనిధి కోసం ఆలయాలు ధ్వంసం చేశారు.ఆనాటి రాజులు శత్రు రాజులకు భయపడి బంగారాన్ని, వెండిని ,కోటగోడలు మద్య దాచి ఉంటారని భావిస్తున్నారని, ఇందుకు సాక్ష్యంగా గతంలో వందలు కోటగోడలు కోల్పోయిన. అందులో ఓ బంగారు పాత్ర లభ్యమయింది. ఆనాటి రాజుల నిర్మించుకున్న రాజపీఠ సైతం నేడు శిధిలా వ్యస్థకు చేరింది. పూర్వం గ్రామంలో ప్రవేశించడానికి ముఖ ద్వారం శిధిలమైన ఆనవాళ్లు ఇప్పటికీ ఉన్నాయి. గ్రామ చరిత్రను తెలిపే నాలుగు శిలాశాసనాలు నేటికీ దర్శనమిస్తున్నాయి. ఈ శిలా శాసనాలు లిపి కల రాతి బోర్డులు తెలుగు కన్నడ సంస్కృతంభాషలో ఇప్పటికీ చూపరులకు కనిపిస్తున్నాయి. కుందుర్పి గ్రామ చరిత్ర శిలా శాసనాల పైన ఉన్నట్లు ప్రజలు సర్వత్ర అనుకుంటున్నారు. క్రీస్తుపూర్వం ఉన్న కుసుమగిరి గ్రామానికి దూరంగా ఉన్నప్పుడు ఇల్లు నిర్మించుకున్నారు. గతంలో నిర్మించుకున్న ఇల్లులు గృహాలు వదలడానికి కారణం ఏమిటి అనగా. అలనాడు భయంకరమైన అంటువ్యాధి వ్యాపించి ఒకేరోజు ఆరు పదుల సంఖ్యలో వ్యక్తులు మృత్యువాత పడినట్లు పూర్వీ కుల ద్వారా కథనం తెలిసింది. దీంతో పాతబడిన స్థలం లోనే నేడు మళ్లీ అక్కడే పౌరులు ఇల్లు నిర్మించు కుంటు న్నారు. అప్పటి ఆయ ప్రాంతాల్లో తవ్వకాల్లో అవశేషాలు , మట్టి పాత్రలు, ధనం కొందరికి దొరికినట్లు గ్రామ పెద్దలు చెబుతారు. ఏది ఏమైనా ఈ గిరిలో అపారధనం ఉన్నట్లు ప్రతీతని గ్రామస్తులు బహిరంగంగా చర్చించు కొంటున్నారు. పి కోటను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దడానికి ఆశాక అధికారులు రాష్ట్ర కూటమి ప్రభుత్వంకు నివేదికను చేరవేయగా, నిధులు రూ.40, 00,000లు మంజూరు చేసారని ఆశాఖా అధికారులు ప్రకటించారు. కుందుర్పి కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు., ఇప్పటికైనా గ్రామానికి దేవాలయాలకు గత అపార ఘన



చరిత్ర పాటు అభివృద్ధికి నోచుకునేలా మరింత విశేష స్థాయిలో ప్రాధాన్యత సం తరించుకునేలాజిల్లా కలెక్టర్, పూరవస్తు శాఖ అధికారులు, కూటమి రాష్ట్ర ప్రభుత్వ పాలకులు తీర్చి దిద్దాలని మనందరం ఆశిద్దాం.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి



ధర్మవరం, ఆగస్టు 9, మనన్యూస్ : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు, విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం కోసం విద్యార్థులు, యువత ఐక్యంగా పోరాడాలని పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవంసందర్భంగాధర్మవరంలో విద్యార్థులతోకలిసిపోస్టర్లు ప్రదర్శించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాస్వామ్య పద్దతుల్లోప్రశ్నించేందుకు యువతముందుకు రావాలనిఅన్నారు. కార్యక్రమం లో జిల్లాఅధ్యక్షులు మొండినందకిషోర్, హరి, గుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడంబరంకాదు ఆకలి తీర్చడమే నిజమైన జన్మదిన వేడుకలు

■ అన్ని దానాలులో కెల్లా అన్నదానం చాలా గొప్పది ■ ఆసుపత్రిలో పేదలకు అన్నసంతర్పణ కార్యక్రమం

కుందుర్పి ఆగస్టు 9 మనన్యూస్ ;

ఆడంబరంకాదు ఆకలి తీర్చడమే నిజ మైన జన్మ దిన వేడుక అని విద్యార్థి కె ,భవ్యశ్రీ పేర్కొన్నారు. అన్ని దానాలు కన్న అన్నదాన కార్యక్రమం చాలా గొప్పదని ,అన్నదాన నిర్వాహకులు కుం దుర్పి మండల పరిధిలోని కదరంపల్లి వాసి,కె ,శైలజ భాస్కర్ రెడ్డి ఆదర్శంగా నిలిచారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఆసుపత్రిలో పేదలకు , రోగులకు తమ కుమార్తె కె.భవ్యశ్రీ ఆదివారం జన్మదినం సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్ర మం చేపట్టారు. ఈ సందర్భంగా తన కుమార్తె భవ్యశ్రీకి నేడు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఆడంబరాలకు కోసం అనవసర ఖర్చులు పెట్టడం



సరికాదని చెప్పారు. తద్వారా ఆకలిగా ఉన్న పేద లకు,రోగులకుభవ్యశ్రీ జన్మదినోత్సవం సందర్భంగా నిరాడంబరంగా జరుపుకునేలా పేదలకు ఒకపూటైనా మంచి భోజనం సౌకర్యంను చేపడితే చాలా మంచిదని భావించమన్నారు. భవ్య చిన్న వయసులో ఇలాంటి గొప్ప ఆలోచన తీసుకోవడం నిజంగా గర్వకారణం.ఇమె జీవితంలో మంచి పనులు చేసే అవకాశం దేవుడు ఇవ్వాలని కోరారు. విద్యార్థి భవ్యశ్రీ కి తల్లిదండ్రులు శైలజ భాస్కర్ రెడ్డి అన్న మోహిత్‌కు, పేదలు,రోగులు ఆమె భవి ష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపు కోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఆస్పత్రిలో ఉన్న పేదల అన్నసంతర్పణ కోసం పదివేల రూపాయలు వెచ్చించి, ఓమంచినిర్ణయంతీసుకొని సేవా కార్యక్ర మాన్ని చేపట్టినందుకు ఆదర్శ కుటుంబం శ్వేతా భాస్కర్ రెడ్డికి బేష్ అని అభినందించి ,ఆకుటుంబ సభ్యులకు పేదలు, ఆ గ్రామస్తులు, ఆయన మిత్రులు, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.